TELTEL /2022/85167

# పద్మక్రాంతి

(వాస్తవాలు వెలుగులోకి)

తెలుగు దినపత్రిక

| సంపుటి - 4 | సంచిక - 88 | రంగారెడ్డి | గురువారం 2 ఏప్రిల్ 2026 | సంపాదకులు : గంజి వెంకటేశ్ | పేజీలు 8 | వెల రూ. 3 |
|---|---|---|---|---|---|---|
| Vallume - 4 | Issue - 88 | Rangareddy | 2-April-2026 | Editor : Ganji Venkatesh | Pages : 8 | RS : 3/- |


విలేకరులు కావలెను

పద్మక్రాంతి

తెలుగు దినపత్రికను ఆదరిస్తున్న పాఠకులకు, ప్రజలకు కృతజ్ఞతలు .

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ లోని జిల్లాలకు స్టాఫ్ & నియోజకవర్గ విలేకరులు కావలెను

సెల్ : 9705347284




## తమిళనాడులో కుల, మత హింసలేవీ లేవు

- బీజేపీ రాష్ట్రాల్లోనే సమస్యలు: స్టాలిన్
- బీజేపీపై విమర్శలు గుప్పించిన స్టాలిన్
- బీజేపీ రాష్ట్రాల్లోలా తమిళనాడులో ఘర్షణలు, హింస వెల్లడి
- రాష్ట్రంలో అల్లర్లు సృష్టించేందుకు బీజేపీ కుట్ర పన్నిందని ఆరోపణ


# వాటర్ వార్

- ఏపీ, తెలంగాణ మధ్య ఇది తెగని పంచాయితీ
- ఒడవని లొల్లి. ప్రతీ ఏడాది ఒకటి రెండుసార్లు అయినా.. నీళ్ల రగడ రచ్చ చేయడం కామన్
- రెండు రాష్ట్రాల బార్డర్‌లో ఉన్న శ్రీశైలం డ్యామ్ విషయంలో..ఏదో పేచీ ఉండనే ఉంటుంది
- ఏపీ సర్కార్ విద్యుత్ ఉత్పత్తిని నిలిపేయడంతో వాటర్ వార్ కాస్త చల్లబడింది
- శ్రీశైలం ప్రాజెక్టు వివాదాలకు కేరాఫ్‌గా ఎందుకు మారింది?



హైదరాబాద్/కర్నూలు

వాటర్ వార్. ఏపీ, తెలంగాణ మధ్య ఇది తెగని పంచాయితీ. ఒడవని లొల్లి. ప్రతీ ఏడాది ఒకటి రెండుసార్లు అయినా.. నీళ్ల రగడ రచ్చ చేయడం కామన్. పైగా శ్రీశైలం డ్యామ్ నీళ్ల వివాదం మాత్రం నెక్స్ట్ లెవల్. రెండు రాష్ట్రాల బార్డర్‌లో ఉన్న శ్రీశైలం డ్యామ్ విషయంలో..ఏదో పేచీ ఉండనే ఉంటుంది. అయితే మీడియా ప్రకటనలు, లేఖలు రాసి నిరసనలు తెలుపుతూ వచ్చిన తెలంగాణ లీడర్లు ఈసారి ఓ అడుగు ముందుకేశారు. ఏకంగా శ్రీశైలం ప్రాజెక్టు మీద ధర్నా చేసేందుకు రెడీ కాగా.. ఏపీ సర్కార్ విద్యుత్ ఉత్పత్తిని నిలిపేయడంతో వాటర్ వార్ కాస్త చల్లబడింది. శ్రీశైలం ప్రాజెక్టు వివాదాలకు కేరాఫ్‌గా ఎందుకు మారింది? ఇంత జరుగుతున్న ఐఖీఓః ఎందుకు సైలెంట్‌గా - మిగతా3లో



## ఏప్రిల్ 15 నుంచి రైతు భరోసా

- రైతు భరోసాపై ప్రభుత్వం భారీ గుడ్ న్యూస్..
- ఈ నెల 15 నుంచి అకౌంట్లోకి డబ్బులు..
- కొత్తగా పట్టాదారు పాసు పుస్తకాలు పొందినవారికి శుభవార్త అందించింది
- కొత్తగా పాసు పుస్తకాలు పొందినవారు రైతు భరోసా కోసం ఎదురుచూస్తున్నారు
- ఎప్పుడెప్పుడు వస్తుందా అని చూస్తున్నారు
- ఈ క్రమంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.

హైదరాబాద్

తెలంగాణ రైతులకు రేవంత్ సర్కార్ భారీ శుభవార్త అందించింది. రైతు భరోసా పథకంపై కీలక ప్రకటన చేసింది. రేవంత్ ప్రభుత్వం ఇటీవల యాసంగి సీజన్‌కు సంబంధించిన తొలి విడత రైతు భరోసా నిధులను విడుదల చేసిన విషయం తెలిసిందే. తొలి విడతగా లబ్ధిదారులందరి అకౌంట్లలో రూ.6 వేల చొప్పున తొలి ఎకరానికి జమ చేసింది. ఇక త్వరలో రెండో విడతలో మరికొన్ని ఎకరాలకు, ఏప్రిల్ చివరి నాటికి - మిగతా3లో



## కాంగ్రెస్ స్వయం ప్రకటిత యువరాజుకు ఓటముల సెంచరీ ఖాయం

- అసోంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ
- కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై విమర్శలు
- అసోం అసెంబ్లీ ఎన్నికల ఓటమితో రాహుల్ గాంధీ వంద అపజయాలను పూర్తి చేసుకుంటారని ఎద్దేవా

## విమాన ఇంధన ధరలు పాక్షికంగా పెంపు

- సామాన్య ప్రయాణికుల కోసమే: కేంద్రం
- కేంద్ర మంత్రిత్వ శాఖల సంయుక్త మీడియా సమావేశంలో పౌర విమానయాన శాఖ సంయుక్త కార్యదర్శి వెల్లడి



## 'ఎన్నికల ప్రచారంలో భద్రతా లోపాలు'

- అమిత్ షాకు లేఖ రాసిన దళపతి విజయ్?
- ఎన్నికల ప్రచారంలో భద్రతా లోపాలు జరిగాయంటూ టీవీకే అధినేత ఆరోపణ
- హోం మంత్రి అమిత్ షాకు లేఖ రాసిన దళపతి





## ఇది బీజేపీ లూట్ దివస్

- నిత్యావసరాల ధరలు పెరుగుతుండడంపై కాంగ్రెస్ ఫైర్
- ప్రజలు ఊరట కోరుకుంటుంటే, లూటీ చేస్తున్నారు
- దేశాన్ని దోపిడీ చేయడంపైనే మోదీ సర్కారు ఫోకస్
- టీ, తినుబండారాల రేట్లు కూడా పెరిగిపోయాయి
- 900కుపైగా ఔషధాల ధరలు పెరగబోతున్నాయి : కాంగ్రెస్





## మీ సేవ కేంద్రాల్లో సర్వీసు ధరలు పెంపు

**జీవో జారీ చేసిన ప్రభుత్వం**

**మీ సేవలో అన్ని సర్వీసులపై దాదాపు 50 శాతం ధరల పెంపు**

**ఆదాయ, కుల, స్థానికత వంటి సర్టిఫికెట్ల జారీకి రూ.80 రుసుం**

**జనన ధ్రువీకరణపత్రం ప్రింట్ ఇవ్వడానికి రూ.62 రుసుం**

హైదరాబాద్

తెలంగాణ రాష్ట్రంలో మీసేవ కేంద్రాల్లో అన్ని సేవల ధరలను పెంచారు. ఆయా సర్వీసులపై ధరలను 50 శాతం మేర పెంచారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం బుధవారం జీవో జారీ చేసింది. ఆదాయ, కుల, స్థానికత వంటి సర్టిఫికెట్ల జారీకి రుసుంను రూ.80కి పెంచారు. జనన ధృవీకరణ పత్రం రుసుం రూ.62 చేశారు. కేటగిరీ 'ఏ' మరియు కేటగిరీ 'బి' కింద వచ్చే దాదాపు అన్ని సేవలపై కూడా ధరలను పెంచింది. ఇప్పటి వరకు 'ఏ' కేటగిరీ కింద కనీస ఛార్జీ రూ.35 ఉండగా, దానిని రూ.35కు పెంచారు. ఇందులో అడంగల్, పహాణీ వంటి తక్షణ సేవలు ఉంటాయి. కేటగిరీ 'బీ' సర్వీసుల ఛార్జీని రూ.80కి పెంచారు. దరఖాస్తు చేసుకున్న తర్వాత ప్రాసెస్ అయ్యే కుల, ఆదాయ ధృవీకరణ వంటి సేవల ధరలు రూ.80కి పెరిగాయి. - మిగతా3లో

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
- ఐదు మండలాల్లో ప్రయోగాత్మకంగా ప్రారంభించి భూ వివాదాల పరిష్కారానికి తొలి అడుగు వేయబోతున్నాం
- ఇక్కడ వచ్చే ఫలితాలను బట్టి అవసరమైన మార్పులు చేర్పులు చేసి భవిష్యత్తులో ముందుకు వెళ్లాలి
- ఈ ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను రైతు కోణంలో రూపొందించాం
- సామాన్య ప్రజానీకానికి ముఖ్యంగా రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి



హైదరాబాద్

రాష్ట్రంలో భూ వివాదాలకు శాశ్వత పరిష్కారం చూపించాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు రెవెన్యూ శాఖలో విప్లవాత్మకమైన సంస్కరణలకు శ్రీకారం చుట్టామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఇందులో భాగంగా రైతులకు పారదర్శకంగా, సులభతరమైన సేవలు అందించడానికి ల్యాండ్, సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందకు తెస్తూ ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను తయారు చేశామన్నారు. ఈ పోర్టల్‌ను - మిగతా3లో

## బంగాల్‌లో ఎస్ఐఆర్

47లక్షల అభ్యంతరాలు పరిష్కారం



- ఏప్రిల్ 7నాటికి మొత్తం పూర్తి చేయాలని సుప్రీం ఆదేశం
- బంగాల్ ఎస్ఐఆర్‌పై 60 లక్షల అభ్యంతరాలు
- ఇప్పటికే 47.4 లక్షల అభ్యంతారల పరిష్కారం
- ఈ ప్రక్రియపై సంతృప్తి వ్యక్తం చేసిన సుప్రీం కోర్టు

# కాంగ్రెస్ స్వయం ప్రకటిత యువరాజుకు ఓటముల సెంచరీ ఖాయం

అసోంలో బీజేపీ 'హ్యాట్రిక్' విజయాన్ని సాధిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ ధీమా వ్యక్తం చేశారు. రానున్న అసోం అసెంబ్లీ ఎన్నికలు కాంగ్రెస్ స్వయం ప్రకటిత యువరాజుకు (రాహుల్ గాంధీని ఉద్దేశించి) ఓటముల సెంచరీ పూర్తి చేసే సందర్భం అవుతాయని ఎద్దేవా చేశారు. అసోంలో గత పదేళ్ల బీజేపీ పాలనా కాలాన్ని సేవ, సుపరిపాలన యుగంగా అభివర్ణించారు. అసోంలోని గోగాముఖ్‌లో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోదీ ఈ మేరకు వ్యాఖ్యానించారు.

**రాష్ట్రంలో యూసీసీని అమలు చేస్తాం : మోదీ**

అసోంలో యూసీసీని అమలు చేస్తామని ప్రధాని నరేంద్ర మోదీ తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విభజన రాజకీయాలను అనుసరిస్తోందని ఆరోపించారు. సమాజంలో విభజనలు సృష్టించగల చట్టాన్ని గతంలో కూడా ఆ పార్టీ ప్రవేశపెట్టేందుకు ప్రయత్నించిందని మండిపడ్డారు. ఆదివాసీ హక్కులను కాపాడతామని ఓటర్లకు మోదీ హామీ ఇచ్చారు. "2014కి ముందు కాంగ్రెస్ నేతృత్వంలోని యూపీఏ ప్రభుత్వం మత హింసపై ఒక బిల్లును తీసుకురావడానికి ప్రయత్నించింది. ఓ నిర్దిష్ట ఓటు బ్యాంకును సంతృప్తి పరచడమే ఈ బిల్లు లక్ష్యం. ఈ బిల్లు హింసకు పాల్పడిన వారిలో మెజారిటీ వర్గాన్ని దోషులుగా, మైనారిటీలను బాధితులుగా చిత్రీకరిస్తుంది. ఇది విభజనవాద బిల్లు. బీజేపీ దీనిని వ్యతిరేకించింది. ఒకవేళ ఈ బిల్లు ఆమోదం పొంది ఉంటే సమాజంలోని మెజారిటీ వర్గం ఎంతటి వేధింపులను ఎదుర్కొని ఉండేదో ఊహించండి. ఇప్పుడు 12 ఏళ్ల తర్వాత కాంగ్రెస్ అసోంలో అలాంటి బిల్లునే తీసుకురావడానికి ప్రయత్నిస్తోంది. ఎన్నికల్లో గెలవడానికే కాంగ్రెస్ నాయకులు ఈ విషయాన్ని బహిరంగంగా చెబుతున్నారు. "



**కాంగ్రెస్ చీకటి పాలనను ప్రస్తుత యువత చూడలేదు : మోదీ**

గత పదేళ్లలో అసోం అభివృద్ధిలో సుదీర్ఘ ప్రయాణాన్ని సాగించిందని మోదీ పేర్కొన్నారు. ప్రస్తుత యువతరం బీజేపీ సుపరిపాలనను మాత్రమే చూశారే తప్ప, కాంగ్రెస్ పార్టీ చీకటి పాలనను చూడలేదన్నారు. గత దశాబ్ద కాలంలో అసోం అభివృద్ధిలో ఒక సుదీర్ఘ ప్రయాణాన్ని పూర్తి చేసిందన్నారు. గత పదేళ్ల కాలంలో అసోంకు చెందిన వేలాది మంది యువత తుపాకులను పక్కన పెట్టి భవిష్యత్తుపై దృష్టిసారించారని తెలిపారు. కాంగ్రెస్ తన పాలనలో మౌలిక సదుపాయాల లోపాలను సరిదిద్దడంలో విఫలమైందని ఆరోపించారు. "మొదట శర్బానంద సోనోవాల్ నాయకత్వంలో, ఆ తర్వాత హిమంత బిశ్వశర్మ మార్గదర్శకత్వంలో గత పదేళ్లుగా అసోం సేవ, సుపరిపాలన అనే కొత్త శకాన్ని చూసింది. త్వరలో రాష్ట్రంలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలు అభివృద్ధి చెందిన అసోంను నిర్మించే ఎన్నికలు. మరికొద్ది రోజుల్లో జరగబోయే అసోం శాసనసభ ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలో ఎన్‌డీఏకు హ్యాట్రిక్ విజయం ఖాయం. అలాగే కాంగ్రెస్‌కు ఓటముల హ్యాట్రిక్ కూడా ఖాయం. అంతేకాకుండా కాంగ్రెస్ స్వయం ప్రకటిత యువరాజుకు ఓటముల సెంచరీ కూడా ఖాయంగా కన్పిస్తోంది. అసోం అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ వెలువడిన తర్వాత ఇదే నా మొదటి బహిరంగ సభ. ఇక్కడ కనిపిస్తున్న ఈ జనసముద్రమే మూడోసారి ఎన్నికల్లో బీజేపీ విజయం సాధించడం ఖాయమని చెప్పడానికి నిదర్శనం. ప్రజల ఆశీస్సులతో నేను వరుసగా మూడుసార్లు ప్రధానమంత్రి పదవిని అధిరోహించాను. " బీజేపీ పాలనలో అసోం సాధించిన అభివృద్ధిని, కమలం పార్టీ విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోలోని అంశాలను ప్రధాని నరేంద్ర మోదీ ప్రస్తావించారు. ప్రజల నుంచి లభిస్తున్న విస్తృత మద్దతు, ఉత్సాహమే అసోం ఎన్నికల్లో వరుసగా మూడోసారి బీజేపీ సర్కార్ అధికారంలోకి రాబోతుందనడానికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా రాష్ట్రంలోని 15 లక్షలకు పైగా కుటుంబాలు లబ్ధి పొందుతాయని వెల్లడించారు. అలాగే పేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు కేజీ నుంచి పీజీ వరకు ఉచిత విద్య అందిస్తామని చెప్పారు. లఖ్‌పతి దీదీ పథకం ద్వారా 40 లక్షల మహిళలకు ప్రయోజనం చేకూర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నామని స్పష్టం చేశారు. అసోంలో ఉన్న 126 అసెంబ్లీ నియోజకవర్గాలకు ఒకే దశలో ఏప్రిల్ 9న పోలింగ్ జరగనుంది. మే 4న ఎన్నికల ఫలితాలు వెల్లడిస్తారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్‌డీఏకి, కాంగ్రెస్ పార్టీకి మధ్య ఈ ఎన్నికల్లో హోరాహోరీ పోరు జరగనుంది.

# ఇది 'బీజేపీ లూట్ దివస్'

దేశంలో ఈరోజు నుంచి చాలా నిత్యావసరాల ధరలు పెరుగుతున్నాయని, ఇది బీజేపీ లూట్ దివస్ అని కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. భారత్ వ్యూహాత్మక, ఆర్థిక విధానాలను మోదీ సర్కారు సర్వ నాశనం చేయబట్టే ఈ దుస్థితి దాపురించిందన్నారు. ఈ సంక్షోభ కాలంలో దేశంలోని సామాన్యులు ఊరట కోసం ఎదురు చూస్తుంటే, బీజేపీ సర్కారు మాత్రం ప్రజలను లూటీ చేయడంపై, దేశాన్ని దోపిడీ చేయడంపై పూర్తి ఫోకస్ పెట్టిందని ఆయన మండిపడ్డారు. ఈమేరకు బుధవారం రోజు ఖర్గే ఒక ట్వీట్ చేశారు. "దేశ వ్యూహాత్మక, ఆర్థిక విధానాలను మోదీ సర్కారు నాశనం చేసిన పర్యవసానాన్ని ఇప్పుడు 140 కోట్ల మంది భారతీయులు భరిస్తున్నారు. ఈరోజు నుంచి పలు నిత్యావసరాలు, 900కుపైగా ఔషధాల ధరలు పెరగబో తున్నాయి. దీనివల్ల ప్రజల ఆరోగ్య సంరక్షణ వ్యయాలు చుక్కలను అంటుతున్నాయి. గుండె జబ్బులు ఉన్న రోగులకు అమర్చే కరోనరీ స్టంట్ల ధరలూ పెరిగాయి. వాణిజ్య ఎల్‌పీజీ సిలిండర్ల ధరలు రాకెట్ వేగంతో పెరుగుతున్నాయి. ఈ సిలిండర్ల సప్లై దారుణంగా తగ్గిపోయింది. దీంతో టీ రేటు, రోడ్డుపక్కన అమ్మే తినుబండారాల రేట్లు కూడా పెరిగిపోయా యి. ప్రత్యేకించి ప్రభుత్వ స్కూళ్లలో అమలుచేసే మధ్యాహ్న భోజన పథకంపైనా ప్రతికూల ప్రభావం పడుతోంది. విమాన ఇంధనం ధర మరింత ప్రియం అవుతోంది. ఒకప్పుడు సామాన్య పౌరులూ విమానాల్లో ప్రయాణించేవారు. ఇప్పుడు విమాన ప్రయాణం అనేది ఖరీదైన విషయంగా మారిపోయిం ది. సాక్షాత్తూ ప్రభుత్వమే విమాన టికెట్ల ధరలపై పరిమితిని



ఎత్తేసింది. బిట్యుమెన్ ధరలూ 50 శాతం పెరిగాయి. ప్రజలు ఇప్పుడు మరింత ఎక్కువ టోల్ ట్యాక్స్‌ను చెల్లించాల్సి వస్తోంది. ఇది హైవేలపై దారుణమైన దోపిడీలా మారిపోయిం ది. స్పీడ్ పోస్ట్ ఛార్జీ సైతం 34 శాతం పెరిగింది. ప్లాస్టిక్ వస్తువులు, స్టీల్, సిరామిక్స్, రైతులు వినియోగించే పీవీసీ పైపుల ధరలూ పెరిగాయి. దేశ నిర్మాణ రంగం తీవ్ర ఒత్తిడిని ఎదుర్కొంటోంది" అని ట్వీట్‌లో ఖర్గే ప్రస్తావించారు.

**లోక్‌సభ సీట్ల పెంపుతో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం : కాంగ్రెస్**

లోక్‌సభ సీట్ల సంఖ్యను 50 శాతం పెంచే బిల్లును బలవంతంగా ఆమోదింపజేయాలని మోదీ సర్కారు భావిస్తోందని కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఆరోపించారు. దీనివల్ల దక్షిణ, ఈశాన్య, పశ్చిమ భారత్‌లలోని చిన్న రాష్ట్రాలకు నష్టం జరుగుతుందని ఆయన తెలిపారు. ఒకవేళ ఆ ప్రతిపాదిత బిల్లుకు పార్లమెంటు ఆమోదం లభిస్తే, ప్రతీ రాష్ట్రంలోనూ లోక్‌సభ సీట్లు 50 శాతం మేర పెరుగుతాయన్నారు. దీనిపై ఇప్పటికే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారని, ఆ బిల్లుపై అధికారిక ప్రకటన వెలువడ్డాక మరిన్ని రాష్ట్రాలూ వ్యతిరేకించే అవకాశం ఉంటుందని జైరాం రమేశ్ చెప్పారు. అన్ని రాష్ట్రాల్లో సరిసమానంగా 50 శాతం చొప్పున లోక్‌సభ సీట్లను పెంచితే, దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయన్నారు. ఈవిషయంలో ఉత్తరాది, దక్షిణాది రాష్ట్రాల మధ్యనున్న గ్యాప్ మరింత పెరుగుతుందని పేర్కొన్నారు.

**రాష్ట్ర అసెంబ్లీల సీట్లనూ 50 శాతం పెంచే ప్లాన్**

"ఉదాహరణకు ప్రస్తుతం ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో 80 లోక్‌సభ సీట్లు, తమిళనాడులో 39 సీట్లు ఉన్నాయి. కానీ ప్రతిపాదిత బిల్లు ప్రకారం యూపీలో సీట్ల సంఖ్య 120కి పెరుగుతుంది. ఇక ఇదే సమయంలో తమిళనాడులోని సీట్లు 59కే పరిమితం అవుతాయి. కేరళలో 20 నుంచి 30కి, బిహార్‌లో 40 నుంచి 60కి సీట్లు పెరుగుతాయి. దక్షిణాది రాష్ట్రాల్లోని సీట్ల సంఖ్య 66కు, ఉత్తరాది రాష్ట్రాల్లోని సీట్ల సంఖ్య 200కు చేరుతుంది. దీనివల్ల తాత్కాలికంగా లోక్‌సభ సీట్ల నిష్పత్తి మారకపోవచ్చు. కానీ దీర్ఘకాలంలో చాలా ప్రతికూల పరిణామాలు కనిపిస్తాయి. ఇలాంటి బిల్లును మోదీ సర్కారు ఏకపక్షంగా తయారు చేయడం సరికాదు. చివరకు రాష్ట్ర అసెంబ్లీల సీట్లనూ 50 శాతం పెంచాలని కేంద్రం భావిస్తోంది. దీనిపైనా కూలంకశమైన చర్చ జరగాల్సిన అవసరం ఉంది" అని జైరాం రమేశ్ తెలిపారు.

# తమిళనాడులో కుల, మత హింసలేవీ లేవు

బీజేపీపై తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ తీవ్ర విమర్శలు గుప్పించారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో లాగా తమిళనాడులో కుల ఘర్షణలు, మత అల్లర్లు లాంటివి లేవని స్పష్టం చేశారు. ఇతర రాష్ట్రాలతో పోల్చితే తమిళనాడులో శాంతి, భద్రత మెరుగ్గా ఉందన్నారు. బుధవారం తిరుచిరాపల్లి జిల్లాలో జరిగిన బహిరంగ సభలో మాట్లాడుతూ ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు. ' 'ఉత్తర్‌ప్రదేశ్‌లో ఉన్న మూక దాడులు, మణిపుర్‌లో కొనసాగుతున్న అశాంతి తమిళనాడులో లేదు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కనిపించే పరిస్థితులు ఇక్కడ లేవు. బీజేపీ సృష్టించాలనుకున్న కుట్రలను కూడా మేం అడ్డుకున్నాం. మా ప్రభుత్వ పాలనలో రాష్ట్రంలో శాంతియుత వాతావరణం ఏర్పడింది. అందువల్ల పెట్టుబడులు స్థిరంగా పెరుగుతున్నాయి. దీనికి మద్దతుగా మేం ఎన్నికల ప్రణాళిక, మేనిఫెస్టో విడుదల చేశాం. ప్రకటించిన ప్రతి హామీని అమలు చేస్తాం. మేం చెప్పింది చేస్తాం, చేసినదే చెబుతాం. నేను కరుణానిధి కుమారుడిని' అని స్టాలిన్ తెలిపారు.

**అన్నాడీఎంకే, బీజేపీపై విమర్శలు**

గతంలో 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న అన్నాడీఎంకే పాలనలో రాష్ట్రం వెనుకబాటుకు వెళ్లిందని విమర్శించారు. ఎడిప్పాడి కే పళనిస్వామి ప్రభుత్వం తన బంధువులకు కాంట్రాక్టులు ఇవ్వడానికే పనిచేసిందని ఆరోపించారు. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తమిళనాడుకు సరైన నిధులు ఇవ్వలేదని అన్నారు. తిరుచిరాపల్లి జిల్లాలో గత ఐదేళ్లలో రూ.26,000 కోట్ల విలువైన సంక్షేమ పథకాలు అమలు చేశామని స్టాలిన్ తెలిపారు. మహిళల హక్కుల భృతి పథకం ఇతర రాష్ట్రాలు కూడా అనుసరిస్తున్నాయని చెప్పారు. విద్యార్థులకు అల్పాహార పథకం, నాన్ ముదల్వన్ వంటి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేసినట్లు చెప్పారు. గత ఎన్నికల్లో తిరుచిరాపల్లిలో క్లీన్ స్వీప్ సాధించినట్లు గుర్తుచేస్తూ, ఈసారి కూడా అదే విజయాన్ని అందించాలని పిలుపునిచ్చారు.



**పళనిస్వామిని అన్ని నియోజకవర్గాల్లో ఓడించాలి : ఉదయనిధి స్టాలిన్**

అటు తమిళనాడు ఉప ముఖ్యమంత్రి కూడా ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రతిపక్షంపై విమర్శలు గుప్పించారు. అన్నాడీఎంకే నేత ఎడప్పాడి కే పళనిస్వామిని అన్ని నియోజకవర్గాల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. ప్రజలకు ఇచ్చిన హామీలను డీఎంకే ప్రభుత్వం అమలు చేస్తోందని ఉదయనిధి తెలిపారు. మహిళలకు నెలకు రూ.1000 ఆర్థిక సాయం ఇప్పటికే అమల్లో ఉందని, తిరిగి అధికారంలోకి వస్తే దాన్ని రూ.2000కు పెంచుతామని చెప్పారు.

**విద్యార్థులకు పథకాల విస్తరణ**

ప్రస్తుతం 1 నుంచి 5వ తరగతి వరకు ఉన్న విద్యార్థులకు అందిస్తున్న అల్పాహార పథకాన్ని 8వ తరగతి వరకు విస్తరిస్తామని తెలిపారు. అదనంగా, గృహోపకరణాల కొనుగోలుకు రూ.8000 విలువైన కూపన్లు ఇస్తామని హామీ ఇచ్చారు. విపక్ష విమర్శలకు సమాధానంగా, గతంలో పాఠశాల విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు ఇచ్చామని, ఇప్పుడు 10 లక్షల కాలేజీ విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందించామని పేర్కొన్నారు

**తమిళనాడు రాజకీయాలు**

కాగా, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు ఏప్రిల్ 23న ఒకే దశలో జరగనున్నాయి. రాష్ట్రంలోని మొత్తం 234 స్థానాలకు పోలింగ్ నిర్వహించనున్నారు. ఓట్ల లెక్కింపు మే 4న జరగనుంది. ఈ ఎన్నికల్లో డీఎంకే మొత్తం 234 స్థానాల్లో 164 స్థానాలకు గానూ పోటీ చేయనుంది. మిగిలిన 70 స్థానాలను మిత్రపక్షాలకు కేటాయించింది. అయితే, ఎన్నికల సమయం దగ్గర పడుతున్నకొద్దీ గెలుపే లక్ష్యంగా అధికార, విపక్షాలు పావులు కదుపుతున్నాయి. ఇప్పటికే ఎన్నికలకు సంబంధించి ప్రచారం జోరుగా సాగుతోంది. రాజకీయ పార్టీల మధ్య విమర్శలు, ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఒకరిపై ఒకరు విమర్శలు వర్షం కురిపిస్తున్నారు. అధికార డీఎంకే మరోసారి తమ పార్టీని నిలబెట్టుకోవాలని యోచిస్తోంది. ఈ ఎన్నికల్లో అధికార డీఎంకేను ఢీకొట్టేందుకు, అన్నా డీఎంకే, బీజేపీ సారథ్యంలోని విపక్ష కూటమి సిద్ధంగా ఉన్నాయి. ఇటీవల రాజకీయ పార్టీని ఏర్పాటు చేసి ఒంటరిగా బరిలోకి దిగారు.

## విమాన ఇంధన ధరలు పాక్షికంగా పెంపు

దేశీయ విమాన ప్రయాణికులపై భారాన్ని తగ్గించేందుకు విమాన ఇంధన ధరలను పాక్షికంగానే పెంచేందుకు అనుమతించామని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. దేశీయ విమానయాన సంస్థలకు విమాన ఇంధన ధరల పెరుగుదలను 25 శాతానికే పరిమితం చేశామని తెలిపింది. బుధవారం కేంద్ర మంత్రిత్వ శాఖల సంయుక్త మీడియా సమావేశంలో పౌర విమానయాన శాఖ సంయుక్త కార్యదర్శి అసంగ్బ చౌబా ఈవివరాలను చెప్పారు. దేశీయ విమానయాన సర్వీసుల నిర్వహణ వ్యయాలు పెరగకుండా నిలువరించేందుకే ఈ చర్యను చేపట్టామన్నారు. సామాన్యులకూ విమాన సర్వీసులను అందుబాటులో ఉంచాలని, సరుకు రవాణా సాఫీగా సాగాలని ప్రభుత్వం కోరుకుంటోందని ఆయన తెలిపారు.

**భారత్‌కు వచ్చే 2 నెలలకు సరిపడా చమురు సప్లైలు : కేంద్రం**

భారత్‌కు వచ్చే 2 నెలలకు సరిపడా ముడి చమురు సప్లైలు ఉన్నాయని పెట్రోలియం, సహజ వాయువు శాఖ సంయుక్త కార్యదర్శి సుజాత శర్మ వెల్లడించారు. భారత చమురు శుద్ధి కర్మాగారాలు (రిఫైనరీలు) అన్నీ గరిష్ఠ కెపాసిటీతో పని చేస్తున్నాయని, దేశంలోని పెట్రోలు బంకుల్లో స్టాక్ అయిపోవడం అనేది ఎక్కడా జరగలేదని ఆమె తెలిపారు. 2 నెలల క్రితం 1 బ్యారెల్ బ్రెండ్ ముడి చమురు ధర 70 డాలర్లేనని, ఇప్పుడా రేటు 100 డాలర్లు దాటిందని సుజాత శర్మ గుర్తుచేశారు. అంతర్జాతీయ మార్కెట్‌లో భారీగా ముడి చమురు ధర పెరిగినా, దేశంలో పెట్రోలు, డీజిల్ ధరలను ప్రభుత్వం పెంచలేదన్నారు. 2022 ఏప్రిల్ 6 నుంచి ఒక్కసారి కూడా పెట్రోలు, డీజిల్ ధరలను పెంచకపోగా, 2024 మార్చిలో వాటి రేట్లను రూ.2 మేర తగ్గించారని ఆమె పేర్కొన్నారు. ఆ తగ్గిన రేట్లే ఇప్పటికీ అందుబాటులో ఉన్నాయని చెప్పారు. అంతర్జాతీయ ముడి చమురు ధరల పెరుగుదల ఎఫెక్ట్ భారత ప్రజలపై పడకుండా చూసేందుకు ఎక్సైజ్ సుంకాన్ని ప్రభుత్వం తగ్గించిందని తెలిపారు. పెట్రోలు, డీజిల్ విక్రయాలపై చమురు మార్కెటింగ్ కంపెనీలకు జరుగుతున్న నష్టాన్ని కేంద్ర సర్కారే భరిస్తోందని సుజాత శర్మ పేర్కొన్నారు.

## 'ఎన్నికల ప్రచారంలో భద్రతా లోపాలు'

తన ఎన్నికల ప్రచారంలో భద్రతా లోపాలు జరిగాయంటూ టీవీకే అధినేత, దళపతి విజయ్ ఆరోపించారు. ఈ మేరకు కేంద్ర హోం మంత్రి అమిత్ షా, హోం శాఖ కార్యదర్శికి లేఖలు రాశారు. ఇది ఇప్పుడు తమిళనాడు రాజకీయాల్లో సంచలనంగా మారింది. సోమవారం నామినేషన్ వేసిన అనంతరం పెరంబూర్ నుంచి కొళత్తూర్‌కు వెళ్లే మార్గంలో జరిగిన ఉదంతం గురించి ఆయన లేఖలో వివరించారు. తన కాన్వాయ్ వెళ్లే మార్గంలో పోలీసు భద్రతా, ట్రాఫిక్ నిర్వహణ సరిగ్గా లేకపోవడం, ఫలితంగా తాను ప్రయాణించే కాన్వాయ్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడడం వంటి విషయాల గురించి లేఖలో ప్రస్తావించారు. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ తనకు ‾ కేటగిరీ భద్రతా కేటాయించిందని విజయ్ గుర్తు చేశారు. అయితే, ప్రోటోకాల్ ప్రకారమే తన ప్రయాణాన్ని కొనసాగించానని ఆయన తెలిపారు. అలాగే, తన ప్రచారానికి అవసరమైన అన్ని అనుమతులు పొందిన తర్వాతే ప్రచారంలో పాల్గొన్నానని చెప్పుకొచ్చారు. పెరంబూర్‌లో ప్రచారం అనంతరం, కొళత్తూరు నియోజకవర్గంలోని తదుపరి ప్రచార వేదికకు బయలుదేరానని, ఆ సమయంలో తగినంత భద్రతా ఏర్పాటు లేకపోవడం వల్ల కాన్వాయ్?కు తీవ్ర అంతరాయం ఏర్పడిందని విజయ్ చెప్పుకొచ్చారు.

**జోక్యం చేసుకోవాలి!**

తమిళనాడు రాష్ట్ర పోలీసు యంత్రాంగం తన భద్రత విషయంలో ఉదాసీనంగా వ్యవహరిస్తోందని విజయ్ ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తాను రాష్ట్రవ్యాప్తంగా విస్తృతంగా పర్యటించాల్సి ఉందని, ఈ విషయంలో కేంద్ర హోం మంత్రిత్వ శాఖ జోక్యం చేసుకోవాలని కోరారు. ఎన్నికల ర్యాలీతో సహా, బహిరంగ కార్యక్రమాల్లో తాను పాల్గొన్నప్పుడు అన్ని రకాల భద్రతా ఏర్పాట్లు చేసే విధంగా తమిళనాడు పోలీసులను ఆదేశించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అలాగే, వ్యక్తుల రక్షణ కోసం ఉద్దేశించిన 'ఎల్లో బుక్'? మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కి చెప్పారు. రాబోయే రోజుల్లో తన ఎన్నికల ప్రచారంలో ఎలాంటి భద్రతా లోపాలు తలెత్తకుండా చర్యలు వెంటనే తీసుకోవాలని విజయ్? కోరారు.

**తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల సమరం**

తమిళనాడులో 234 అసెంబ్లీ స్థానాలకు గానూ ఏప్రిల్? 23న ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు జరగనుంది. విజయ్ ఈ ఎన్నికల్లో పెరంబూర్, తిరుచ్చి ఈస్ట్ స్థానాల్లో పోటీ చేస్తున్నారు. పెరంబూర్ ఒకప్పుడు కమ్యూనిస్ట్ పార్టీలకు బలమైన కోట. ప్రస్తుతం ఇక్కడ డీఎంకే అభ్యర్థి ఆర్.డి. శేఖర్ సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నారు. తిరుచ్చి ఈస్ట్ స్థానంలో డీఎంకేకు చెందిన ఇనిగో ఎస్. ఇరుదయరాజ్‌తో విజయ్ తలపడుతున్నారు. మధ్య తమిళనాడులో తన పట్టును నిరూపించుకోవడానికి ఈ స్థానాన్ని ఎంచుకున్నారు. మరోవైపు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ ప్రాతినిధ్యం వహిస్తున్న కొళత్తూరు నియోజకవర్గంలో టీవీకే తరపున వి.ఎస్. బాబును విజయ్ రంగంలోకి దించారు. డీఎంకే మొత్తం 234 స్థానాల్లో 164 స్థానాలకు గానూ పోటీ చేయనుంది. మిగిలిన 70 స్థానాలను మిత్రపక్షాలకు కేటాయించింది. ఇదిలా ఉండగా, ఎన్నికల సమయం దగ్గర పడుతున్నకొద్దీ గెలుపే లక్ష్యంగా అధికార, విపక్షాలు పావులు కదుపుతున్నాయి. ఇప్పటికే ఆయా ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. అధికార డీఎంకే మరోసారి తమ పార్టీని నిలబెట్టుకోవాలని యోచిస్తుండగా, ఈ సారి ఎన్నికల్లో అధికార డీఎంకేను ఎలాగైనా ఢీకొట్టాలని అన్నా డీఎంకే, బీజేపీ సారథ్యంలోని విపక్ష కూటమి సిద్ధంగా ఉన్నాయి. మరోవైపు, రాష్ట్రంలో మూడో అతిపెద్ద రాజకీయ శక్తి తన పార్టీయేనని టీవీకే అధినేత, దళపతి విజయ్ చెబుతున్నారు. తనను తాను సీఎం అభ్యర్థిగా ప్రకటించుకున్న ఆయన, ఒంటరిగానే పోరాటం చేసేందుకు సిద్ధమయ్యారు. ఇక దివంగత మాజీ సీఎం జయలలిత సన్నిహితురాలు వీకే శశికళ తన కొత్త పార్టీతో ఎన్నికల్లో పాల్గొన్నారు. అయితే, డీఎంకే మినహా ఎవరితోనైనా చేతులు కలుపేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ఆమె వ్యాఖ్యానించారు.

## బంగాల్‌లో ఎస్ఐఆర్

బంగాల్ ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ పురోగతిపై సుప్రీంకోర్టు సంతృప్తి వ్యక్తం చేసింది. 60 లక్షల అభ్యంతరాల్లో సుమారు 47.4 లక్షల అభ్యంతరాలు మార్చి 31 నాటికి పరిష్కారమైన విషయాన్ని సర్వోన్నత న్యాయస్థానం గుర్తించింది. ఎస్ఐఆర్ ప్రక్రియ పురోగతిపై కోల్‌కతా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి పంపిన 2 నివేదికలను బుధవారం సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చీ, జస్టిస్ విపుల్ ఎం.పాంచోలిల త్రిసభ్య ధర్మాసనం పరిశీలించింది. రోజుకు దాదాపు 1.75 లక్షల నుంచి 2 లక్షల అభ్యంతరాలను పరిష్కరిస్తుండడంపై సంతృప్తి వ్యక్తం చేసింది. 'మేము ఈ గణాంకాల పట్ల సంతోషంగా, ఆశాభావంతో ఉన్నాం' అని సీజేఐ వ్యాఖ్యానించారు.

**19 అప్పీలేట్ ట్రిబ్యునల్స్ ఏర్పాటు**

కాగా, ఓటర్ల జాబితాలోని పేర్లు తొలగించడం లేదా కొత్త పేర్లను చేర్చడంపై వచ్చే అప్పీళ్లను విచారణ చేయడానికి, హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తులు, న్యాయమూర్తులతో 19 అప్పీలేట్? ట్రిబ్యునల్స్?ను ఏర్పాటు చేసినట్లు ఈసీ సర్వోన్నత న్యాయస్థానానికి తెలియజేసింది. కోల్?కతా జలశక్తి మంత్రిత్వ శాఖలో– సభ్యులకు 8 వారాల పాటు నిర్వహించే ఓరియంటేషన్ కార్యక్రమం ముగిసిన తర్వాత ఈ ట్రిబ్యునళ్లు పని ప్రారంభిస్తాయని పేర్కొంది. దీనితో బంగాల్, ఒడిశా, ఝార్ఖండ్? రాష్ట్రాలకు చెందిన 700 మంది జ్యుడీషియల్ అధికారులు– అని రికార్డులను ఈ ట్రిబ్యునళ్లకు అందుబాటులో ఉంచాలని సీజేఐ ఆదేశించారు. ట్రిబ్యునళ్లు సహజ న్యాయసూత్రాలకు అనుగుణంగా తమ సొంత విధివిధానాలను రూపొందించుకోవచ్చునని, అయితే ధ్రువీకరణ లేకుండా కొత్త పత్రాలను అనుమతించకూడదని స్పష్టం చేశారు. అంతేకాకుండా, జ్యుడీషియల్ అధికారులు, ట్రిబ్యునల్ సభ్యులు, సిబ్బందికి గౌరవ వేతనం సహా ఇతర ఖర్చులను సకాలంలో చెల్లించేలా చూడాలని ఈసీ, బంగాల్? ఎన్నికల అధికారిని సుప్రీంకోర్టు ఆదేశించింది.

**పెండింగ్?లో ఉన్నవాటి పరిస్థితి ఏమిటి?**

ఎస్?ఐఆర్?పై దాఖలైన మొత్తం 60 లక్షల అభ్యంతరాల్లో దాదాపు 47.4 లక్షల అభ్యంతరాలు పరిష్కారమయ్యాయి. ఇక పెండింగ్?లో ఉన్న అభ్యంతరాలు అన్నీ ఏప్రిల్ 7 నాటికి పరిష్కారమయ్యే అవకాశం ఉందని హైకోర్టు చీఫ్ జస్టిస్? తన నివేదికలో పేర్కొన్నారు. దీనితో బంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ దాఖలు చేసిన పిటిషన్లతో సహా, అన్ని పిటిషన్లపై తుదపరి విచారణను ఏప్రిల్ 9కు వాయిదా వేసింది సుప్రీంకోర్టు. మరోవైపు పిటిషనర్ల తరఫున హాజరైన సీనియర్ న్యాయవాదులు, ఓటర్ల తొలగింపు రేటు 45 శాతం వరకు ఉందని, ఇది ఎంతో ఆందోళనకరమైన విషయమని కోర్టుకు తెలిపారు.

# భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

-మొదటిపేజీ తరువాయి

ఈనెల 2వ తేదీ నుంచి ఐదు మండలాల్లో ప్రయోగాత్మకంగా ప్రారంభించి భూ వివాదాల పరిష్కారానికి తొలి అడుగు వేయబోతున్నామని వెల్లడించారు. ఇక్కడ వచ్చే ఫలితాలను బట్టి అవసరమైన మార్పులు చేర్పులు చేసి భవిష్యత్తులో ముందుకు వెళ్లాలని నిర్ణయించినట్లు తెలిపారు. కేరళం పర్యటనలో ఉన్న మంత్రి శ్రీనివాసరెడ్డి బుధవారం.. ఈ పోర్టల్ ప్రారంభానికి సంబంధించి రెవెన్యూ అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను రైతు కోణంలో రూపొందించామని సామాన్య ప్రజానీకానికి ముఖ్యంగా రైతాంగానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఏప్రిల్ 2 నుంచి ఖమ్మం జిల్లా కుసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట, రంగారెడ్డి జిల్లా అమన్‌గల్, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లి, నారాయణపేట జిల్లా కొస్గి మండలాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. ఆయా జిల్లా కలెక్టర్లు పోర్టల్ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. గతంలో మాదిరిగా రైతులు తమ భూ సేవల కోసం మీ సేవ కేంద్రాలకు వెళ్లవలసిన పనిలేకుండా తన ఇంటి నుంచే భూ సేవలు పొందే విధంగా పోర్టల్‌ను రూపొందించామని అన్నారు. రైతులు తమ భూమి హద్దులు తేల్చాలని సర్వే అధికారుల చుట్టూ తిరిగేవారని.. ఇప్పుడు ఎక్కడికీ వెళ్లకుండా ఇంటి నుంచే భూభారతి పోర్టల్ ద్వారా పొందవచ్చన్నారు. రైతు



లాగిన్ అయిన వెంటనే తనకు ఉన్న భూమి వివరాలు కనిపిస్తాయి. ఎన్నిఎకరాలకు సర్వే కావాలో కోరితే అందుకు సంబంధించిన ఫీజు ఎంతచెల్లించాలో కనిపిస్తుంది. ఫీజు చెల్లించిన తర్వాత ఆ వివరాలు ఆ గ్రామంలో ఉన్న లైసెన్స్‌డ్ సర్వేయర్ లాగిన్‌కు వెళుతుంది. ఆతర్వాత రెండు రోజుల్లో ఆ రైతు భూమికి ఆనుకొని ఉన్న రైతులకు నోటీసులు జారీ చేస్తారు. తర్వాత ఏడు రోజుల్లోపు సర్వే తేదీని సదరు లైసెన్స్‌డ్ సర్వేయర్ ఖరారు చేయడమేగాక సర్వేకూడా రోవర్లతో పూర్తి చేస్తారు. దీనిని సిస్టమ్‌లో నమోదు చేశాక అది మండల సర్వేయర్ స్క్రూటినీకి వెళుతుంది. ఆపై మండల తహశీల్దార్ ఆమోదం పొందాక దరఖాస్తుదారైన రైతుకు ఎల్‌పిఎమ్, భూధార్ నెంబర్‌ల కేటాయింపు జరుగుతుంది. ఈ వివరాలు భూభారతి పోర్టల్‌లో కూడా నిక్షిప్తమవుతాయి. సర్వే పూర్తయిన తర్వాత సర్వే మ్యాప్ ను జనరేట్ చేసి భూభారతి పోర్టల్‌లో అప్‌లోడ్ చేస్తారు. ఈ ప్రక్రియలో రిజిస్ట్రేషన్ దరఖాస్తు ప్రారంభమైనప్పటి నుంచి పూర్తయ్యే వరకు ప్రతి దశలో పౌరుల రిజిస్టర్డ్ మొబైల్ నెంబర్‌కు ఎస్ ఎమ్ ఎస్ అలర్ట్స్ పంపిస్తారు. భూభారతి చట్టంలో పేర్కొన్నవిధంగా వ్యవసాయ భూములకు సంబంధించి క్రయ విక్రయదారులకు ఇబ్బంది లేకుండా రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాపును జతపరచే నిబంధనను ఈ ఐదు మండలాల్లో అమలు చేస్తున్నామని ఈ ఐదు మండలాల్లో ప్రతి సర్వే మ్యాప్ ( ఎల్‌పిఎమ్) యూనిక్ నెంబరు, అదేవిధంగా ప్రతి సర్వే నెంబర్‌కు ఆధార్ నెంబర్ మాదిరిగానే భూధార్ నెంబర్‌ను కూడా ఇస్తామని వెల్లడించారు. ఈ ఐదు మండలాల్లో రైతులు దరఖాస్తు చేసుకున్నతర్వాత సర్వే నిర్వహించడానికి అవసరమైన సర్వేయర్లను అందుబాటులో ఉంచామని అలాగే గొలుసులు, కర్రలు, క్రాస్ స్టాఫ్, మెజరింగ్ టేప్ వంటి పాత సర్వే పరికరాలకు స్వస్తి చెప్పి రోవర్లతో సర్వే నిర్వహిస్తామని తెలిపారు. దీనివల్ల సర్వే ప్రక్రియ త్వరితగతిన పూర్తవుతుందని, కచ్చితమైన సర్వే వివరాలు వస్తాయని తెలిపారు. భూ సమస్యలు రైతు జీవితంలో పెద్ద అడ్డంకిగా మారాయని వాటికి శాశ్వత పరిష్కారం చూపించేందుకు ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ ఒక కీలకమైన ముందడుగు అని రైతు ఇంటి నుంచే అన్నిసేవలు పొందేలా పారదర్శక వ్యవస్థను తీసుకువస్తున్నామని ఇది రెవెన్యూ వ్యవస్థలో చారిత్రాత్మక మార్పునకు నాంది అవుతుందని మంత్రి పొంగులేటి అన్నారు.

# వాటర్ వార్

-మొదటిపేజీ తరువాయి

ఉన్నట్లు ఆంధ్రప్రదేశ్ పర్యాటకంరెండు తెలుగు రాష్ట్రాల మధ్య నీళ్ల లొల్లి మరోసారి వివాదాన్ని రాజేసింది. కృష్ణా జలాల విషయంలో ఏపీ తీరుపై తెలంగాణ ఎమ్మెల్యేలు కన్నెర్ర చేశారు. శ్రీశైలం ప్రాజెక్టులో వాటర్ డెడ్ స్టోరేజ్ కు పడిపోయినా.. ఏపీ విద్యుత్ ఉత్పత్తి చేయడంపై తెలంగాణ లీడర్లు గుర్రుగా ఉన్నారు. ప్రతీసారి కేంద్రానికి, ఐఖీఓఃకి లేఖల ద్వారా ఫిర్యాదు చేసే తెలంగాణ..ఈ సారి కాస్త సీరియస్‌గా రియాక్ట్ అయింది. ఏపీతో అమీతుమీ తేల్చుకునేందుకు ఏకంగా శ్రీశైలం ప్రాజెక్టు దగ్గర ధర్నా చేసేందుకు రెడీ అయ్యారు నేతలు. లాస్ట్ మినిట్‌లో ఏపీ సర్కార్ విద్యుత్ ఉత్పత్తిని నిలిపేయడంతో..తెలంగాణ నేతలు ధర్నా ఆలోచనను విరమించుకున్నారు.కృష్ణా జలాల విషయంలో ఏపీ, తెలంగాణ మధ్య ఎప్పటినుంచో వివాదం నడుస్తూనే ఉంది. రాష్ట్ర విభజన నాటి నుంచి వాటర్ వార్ ఇంకో టర్న్ తీసుకుంది. రాష్ట్ర విభజన సందర్భంగా కృష్ణా జలాలను రెండు రాష్ట్రాలకు తాత్కాలిక కేటాయింపులు చేశారు. 811 టీఎంసీల నికర జలాలలో ఏపీకి 512 టీఎంసీలు, తెలంగాణకు 299 టీఎంసీలు చేశారు. 2014లో తాత్కాలిక కేటాయింపులు చేసినా.. ఇప్పటికీ అవే కొనసాగుతున్నాయి. ప్రస్తుతం ప్రాజెక్టులో కేవలం 43 టీఎంసీల నీరు మాత్రమే ఉంది. ప్రాజెక్టు మొత్తం 885 అడుగులు ఉంటే..ప్రస్తుతం 824 అడుగులకు నీటిమట్టం పడిపోయింది. ప్రాజెక్టు ప్రస్తుతం డెడ్ స్టోరేజ్‌కు పడిపోయింది.డెడ్ స్టోరేజ్‌కు దగ్గరపడితే..సమ్మర్‌లో తాగునీటి అవసరాలకు మాత్రమే వాడుకోవాలని..ఉమ్మడి రాష్ట్రంలోనే ఒక నిర్ణయం తీసుకుని దాని ప్రకారమే నడుచుకుంటున్నారు. జీవో కాని ఈ కండీషన్‌ను ఖతం పట్టించి..ఏపీ కుడిగట్టు విద్యుత్ కేంద్రం నుంచి నిరంతరాయంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తోంది. ఎడమగట్టు నుంచి తెలంగాణ విద్యుత్ ఉత్పత్తిని నిలిపేసినా..ఏపీ మాత్రం కుడివైపు నుంచి కంటిన్యూ చేస్తోంది. ఇలాగే చేస్తే మునుముందు ఇబ్బందులు తప్పవని..ఉమ్మడి పాలమూరు జిల్లా నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వారం రోజుల క్రితం విద్యుత్‌శాఖను నిర్వహిస్తున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క..ఏపీ ప్రభుత్వ పెద్దలకు ఫోన్ చేసి చెప్పారు. కానీ ఏపీ అలాగే విద్యుత్ ఉత్పత్తి చేయడంతో.. ఉమ్మడి పాలమూరు నేతలు ఆందోళన బాట పట్టాలని డిసైడ్ అయ్యారు.శ్రీశైలం నుంచి ఏపీ అలాగే విద్యుత్ ఉత్పత్తి చేస్తే..కల్వకుర్తి ఆయకట్టుకు నీరు ఆగిపోయే ప్రమాదం ఉంది. యాసంగి పంట చివరి దశకు వచ్చిన నేపథ్యంలో ఇప్పుడు నీరు ఇవ్వకపోతే..రైతులు నష్టపోయే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో కనీసం 15 రోజుల పాటు కల్వకుర్తి ఆయకట్టుకు నీరు అందించాలంటే.. ఏపీ విద్యుత్ ఉత్పత్తిని నిలిపేయాల్సి ఉంటుంది. ప్రభుత్వం తరపున చేసిన వినతికి ఏ మాత్రం స్పందించకపోవడంతో..ఏకంగా శ్రీశైలం ప్రాజెక్టు దగ్గరే ఆందోళన చేయాలని డిసైడ్ అయ్యారు. ఏకంగా మంత్రి జూపల్లి కృష్ణారావు నేతృత్వంలో ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, కసిరెడ్డి నారాయణ రెడ్డి, మేఘారెడ్డి, రాజేశ్ రెడ్డిలు శ్రీశైలం డ్యామ్ మీద ధర్నా చేయాలని నిర్ణయించారు. చివరి నిమిషంలో ఏపీ విద్యుత్ నిలిపేయడంతో ఆందోళనను విరమించుకున్నారు. ఈ పరిస్థితి మరోసారి పునరావృతం అయితే..డ్యామ్ పైన వంటవార్పు చేస్తామని హెచ్చరించారు. అయితే ఏపీ, తెలంగాణ మధ్య నీళ్ల వివాదం ధర్నాలకు వెళున్నా.. వివాదాలను అదుపు చేయాల్సిన కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు సైలెంట్ గా ఉండటం చర్చనీయాంశంగా మారింది. శ్రీశైలం ప్రాజెక్టులో డెడ్ స్టోరేజ్ కు పడిపోయినా.. ఏపీ విద్యుత్ ఉత్పత్తి చేస్తుంటే ఐఖీఓః చూస్తూ ఉండిపోయిందని తెలంగాణ నేతలు ఫైర్ అవుతున్నారు. అందుకే ఉమ్మడి పాలమూరు జిల్లా ఎమ్మెల్యేలు స్వయంగా రంగంలోకి దిగారు. ఉమ్మడి ప్రాజెక్టులైన శ్రీశైలం, నాగార్జున సాగర్ విషయంలో కృష్ణా బోర్డు ఇకనైనా నిబంధనలు పాటించేలా గట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్లు వినిపిస్తున్నాయి. బోర్డు ఇలాగే మౌనంగా ఉంటే..తమదైన శైలిలో ఆందోళన బాటపడుతామంటూ పాలమూరు జిల్లా నేతలు గట్టి ఇండికేషన్ ఇచ్చారు. ఈ నీళ్ల లొల్లి ఎప్పుడు తెగుతుందో? కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు పంచాయితీని తెంపుతుందో లేదో చూడాలి మరి.

# అజార్‌కు అమాత్య.. యోగం ఉన్నట్టా.. లేనట్టా

**ఖమ్మం :** అజారుద్దీన్ మంత్రి పదవి ఉంటుందా.. ఊడుతుందా.. తెలంగాణ రాజకీయవర్గాల్లో జోరుగా వినిపిస్తున్న చర్చ ఇది. దీనికి కారణం.. గవర్నర్ కోటా ఎమ్మెల్సీ ఫైల్ ఇప్పటికీ పెండింగ్‌లో ఉండడమే ! ఏ చట్టసభల్లో సభ్యుడిగా లేకపోయినా.. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక సందర్భంగా అజారుద్దీన్‌ను మంత్రిని చేసింది కాంగ్రెస్ సర్కార్. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ చేస్తూ రేవంత్ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. ఇప్పుడు ఆ ఫైల్ గవర్నర్ దగ్గరే ఉంది. మంత్రి పదవి కొనసాగాలంటే.. ఆరు నెలల్లోగా శాసనసభ లేదా శాసన మండలిలో అజారుద్దీన్‌కు సభ్యత్వం తప్పనిసరి. ఐతే వచ్చే నెల 30వ తేదీతో.. ఆయన మంత్రి పదవి చేపట్టి ఆరు నెలలు ముగుస్తుంది. ఇంకా 30 రోజులు మాత్రమే టైమ్ ఉండటంతో.. ఇప్పుడేం జరగబోతుందనేది ఆసక్తి రేపుతోంది. గవర్నర్ దగ్గర ఫైల్ ఇలానే పెండింగ్‌లో ఉంటే పరిస్థితి ఏంటనే చర్చ జరుగుతోంది. ఐతే దీనికి రేవంత్ సర్కార్ ప్లాన్ బీ సిద్ధం చేసిందనే టాక్ నడుస్తోంది.అక్టోబర్ 31న తెలంగాణ మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం చేశారు. ఆ రోజు నుంచి 6 నెలల లోపు చట్టసభల్లో సభ్యుడు కావాలి. అంటే ఏప్రిల్ 30లోపు ఆయన చట్టసభల్లో సభ్యుడు కావాలన్న మాట. నాలుగు నెలల కిందటే.. కేబినెట్ ఆమోదించి గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా అజారుద్దీన్‌ను నామినేట్ చేసింది. ఐతే బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్ సుప్రీంకోర్టులో కేసు వేశారు. దీంతో అప్పటి నుంచి ఇప్పటివరకు ఆ ఫైల్‌ను గవర్నర్ పెండింగ్‌లో పెట్టారు. ఈ మధ్యే విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు.. మరోసారి గవర్నర్ నిర్ణయం తీసుకోవాలని సూచించింది. సాంకేతిక సమస్యలు ఏమైనా ఉంటే..



హైకోర్టుకు వెళ్లాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో అజారుద్దీన్ మంత్రి పదవి విషయంలో ఏం జరగబోతుందనే ఆసక్తి కనిపిస్తోంది.ఈ మధ్యే రాష్ట్రానికి కొత్త గవర్నర్ వచ్చారు. దీంతో మరోసారి గవర్నర్‌ను కలిసేందుకు సీఎం రేవంత్ సిద్ధం అవుతున్నారని తెలుస్తోంది. ఏప్రిల్ మొదటి వారం గవర్నర్‌తో భేటీ అయి.. అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీగా అవకాశం కల్పించాలని కోరనున్నట్లు సమాచారం. మళ్లీ కోర్టుకు వెళ్తే ఆలస్యం అవడం తప్ప.. వచ్చే లాభం లేదని, వీలైనంత త్వరగా ఫైల్ క్లియర్ చేయాలని గవర్నర్‌ను ప్రభుత్వ పెద్దలు కోరనున్నారట. ఐతే సాంకేతిక కారణాలతో ఫైల్‌ను గవర్నర్ పెండింగ్‌లో పెడితే మాత్రం.. అజారుద్దీన్‌కు మంత్రి పదవి గండం తప్పదనే వాదనలు వినిపిస్తున్నాయ్. దీంతో ప్రభుత్వ పెద్దలు ప్లాన్ ః అమలు చేసేందుకు రెడీ అవుతున్నారట. ఒకవేళ గవర్నర్ నుంచి సానుకూల స్పందన రాకపోతే.. అజారుద్దీన్ చేత రాజీనామా చేయించి.. మే రెండో వారంలో జరిగే కేబినెట్ విస్తరణలో మరోసారి అవకాశం కల్పించాలనే ఆలోచన చేస్తున్నారని టాక్.ఓవరాల్‌గా లాస్ట్ బాల్‌కు అజారుద్దీన్ సిక్స్ కొడతారా.. డకౌట్ అవుతారా అనేది గవర్నర్ నిర్ణయం మీద ఆధారపడి ఉంటుంది. ఇక అటు త్వరలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ ఎన్నికలు జరగబోతున్నాయ్. ఇలాంటి సమయంలో అజారుద్దీన్‌కు మంత్రి పదవి దూరం అయితే.. కాంగ్రెస్‌కు సమస్యగా మారే అవకాశం ఉంటుంది. దీంతో ఈ విషయంపై రేవంత్ సర్కార్ సీరియస్‌గా ఉంది. గవర్నర్ నిర్ణయం సానుకూలంగా లేకపోతే? ప్లాన్ ః అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది

## మీ సేవ కేంద్రాల్లో సర్వీసు ధరలు పెంపు

-మొదటిపేజీ తరువాయి

ఇవి నేటి నుంచి అమల్లోకి వచ్చాయి. మీ సేవ కేంద్రాల నిర్వహణ ఖర్చు పెరిగినందువల్ల ధరలను పెంచాలని నిర్వాహకులు కోరారు. ఈ విజ్ఞప్తి మేరకు ప్రభుత్వం ధరల సవరణ చేపట్టింది. విద్యా సంవత్సరం ప్రారంభం కానున్న తరుణంలో విద్యార్థులకు అవసరమైన కుల, ఆదాయ ధృవీకరణ పత్రాల ధరల పెంపు చోటుచేసుకుంది.

## ఏప్రిల్ 15 నుంచి రైతు భరోసా

-మొదటిపేజీ తరువాయి

మూడో విడతలో అన్ని ఎకరాలకు రూ.6 వేల చొప్పున జమ చేయనుంది. ఇప్పటికే తొలి విడత నగదు రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ అవ్వగా.. ఈ క్రమంలో రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తీపికబురు అందించింది. కొత్తగా వ్యవసాయ భూములు కొనుగోలు చేసి పట్టాదారు పాస్ బుక్‌లు పొందిన రైతులకు కూడా రైతు భరోసా అందించాలని తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. వీరికి ఏప్రిల్ 15వ తేదీ నుంచి నిధులు జమ చేయాలని అధికారులు నిర్ణయించారు. రాష్ట్రంలో కొత్తగా పాస్ బుక్ పొందిన 85 వేల మంది రైతులు ఉండగా.. వీరిలో 62 వేల మంది రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకున్నారు. వ్యవసాయ శాఖ అధికారులు ఈ దరఖాస్తులను పరిశీలిస్తున్నారు. వీళ్లు రైతు భరోసాకు అర్హత కలిగి ఉన్నారా.. లేదా అనేది తనిఖీ చేపడుతోంది. అనంతరం నిర్ధారణ చేపట్టి లబ్దిదారుల జాబితాలో చేర్చనుంది. 10 రోజుల్లో అర్హుల జాబితాను అధికారులు విడుదల చేయనున్నారు. అర్హత పొందినవారికి ఏప్రిల్ 15 నుంచి 20వ తేదీల మధ్యలో రైతు భరోసా విడుదల చేయనున్నారు.

**ఖరీఫ్ సీజన్‌లో 9 రోజుల్లోనే..**

యాసంగి సీజన్‌లో మొత్తం రూ.9 వేల కోట్లను రైతులకు అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. గత వానాకాలం సీజన్‌లో లబ్ది పొందిన రైతులందరికీ ఈ సారి కూడా అందిస్తోంది. ఎవరికి ఎలాంటి కొతలు విధించలేదు. ఇక కొత్తగా పాస్ బుక్‌లు పొందినవారికి కూడా అందించాలని నిర్ణయించింది. గత ఏడాది ఖరీఫ్ సీజన్‌లో 69.39 లక్షల మంది రైతులకు రూ.8,744 కోట్లను విడుదల చేసింది. అప్పట్లో 9 రోజుల్లోనే రైతులందరి ఖాతాల్లో వేసింది. తొలి రోజు ఎకరం భూమి ఉన్న రైతులకు మొదలుపెట్టి.. 9 రోజుల్లో అందరికీ జమ చేసింది. అయితే ఈ సారి నిధుల విడుదలకు సంబంధించి కొత్త గైడ్ లైన్స్ పాటిస్తోంది. ఎన్ని ఎకరాలు కలిగి ఉన్నా.. తొలి ఎకరానికి తొలి విడతలో జమ చేసింది. దీంతో ఒకేసారి అందరికీ లబ్ది చేకూరినట్లయింది. దీంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## కొత్తగూడెం కేంద్రంగా డివిజన్ ...

**ఖమ్మం :** కొత్తగూడెం కేంద్రంగా రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ ఎంపీలు కేఆర్ సురేశ్‌రెడ్డి, వద్దిరాజు రవిచంద్రలు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. కొత్తగూడెం రైల్వేస్టేషన్ తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌లకు రాకపోకలు సాగించే రైళ్లకు కూడలిగా మారినందున దాన్ని ప్రధానకేంద్రంగా మార్చాలన్నారు. కొత్తగూడెంకు బ్రిటిష్‌పాలన నుంచి చారిత్రక నేపథ్యం ఉందని ఈ సందర్భంగా తెలిపారు. స్వాతంత్ర్యానికి పూర్వం నుంచే ఇక్కడి నుంచి బొగ్గు రవాణా జరిగేదని.. సింగరేణి కాలరీస్‌కు ఇప్పుడు ఇది ఒక ప్రధాన కేంద్రంగా మారిందన్నారు.గూడ్స్ ట్రైన్ల రవాణా ద్వారా భారతీయ రైల్వేకు అత్యధిక ఆదాయం సమకూరుస్తున్న ప్రాంతాల్లో కొత్తగూడెం ఒకటి అన్నారు. కొత్తగూడెం–కిరండోల్, మల్కన్‌గిరి–భద్రాచలం, కొత్తగూడెం–సత్తుపల్లి–కొవ్వూరు, జునాగఢ్–మల్కన్‌గిరి–భద్రాచలం లింకులతో ఈ స్టేషన్ నాలుగు రాష్ట్రాల ప్రధాన కూడలిగా మారిందని వెల్లడించారు. 2032 నాటికి వందేళ్లు పూర్తిచేసుకోబోతున్న ఈ స్టేషన్‌కు తగిన గుర్తింపు ఇవ్వాలని స్థానిక ప్రజలు ఎన్నో ఏళ్ల నుంచి కోరుతున్నారని గుర్తు చేశారు. శతవసంతాల గుర్తుగా కొత్తగూడెం కేంద్రంగా కొత్త రైల్వే డివిజన్ ఏర్పాటు చేసి ఈ ప్రాంతానికి న్యాయం చేయాలని ఎంపీలు కేంద్రమంత్రికి సమర్పించిన వినతిపత్రంలో వెల్లడించారు.కాగా, కొత్తగూడెం కేంద్రంగా కొత్త రైల్వే డివిజన్‌ను ఏర్పాటు చేయడం వల్ల ఆ ప్రాంత సామాజిక, ఆర్థిక ముఖచిత్రం గణనీయంగా మారుతుందని నిపుణులు వెల్లడిస్తున్నారు. ప్రస్తుతం ఈ ప్రాంతం సికింద్రాబాద్ డివిజన్ పరిధిలో ఉండటం వల్ల పరిపాలనాపరమైన నిర్ణయాల్లో జాప్యం జరుగుతోందని... కొత్తగూడెం కేంద్రంగా డివిజన్ ఏర్పాటైతే ఈ ప్రాంతానికి స్వయంప్రతిపత్తి లభించి, రైల్వే మౌలిక సదుపాయాల కల్పన వేగవంతమవుతుందని చెబుతున్నారు. సింగరేణి కాలరీస్, కె.టి.పి.ఎస్, ఐటిసి వంటి భారీ పరిశ్రమలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని... బొగ్గు రవాణా ద్వారా రైల్వేకు వచ్చే భారీ ఆదాయం ఇక్కడి అభివృద్ధికి తిరిగి వినియోగించబడే అవకాశం ఉంటుందని చెబుతున్నారు.స్థానిక ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా కొత్త రైళ్లను ప్రారంభించేందుకు, రైళ్ల సమయాలను క్రమబద్ధీకరించేందుకు వీలవుతుంది. భద్రాచలం వంటి పుణ్యక్షేత్రానికి దేశవ్యాప్త అనుసంధానం పెరుగుతుందని అంటున్నారు. డివిజనల్ కార్యాలయం ఏర్పాటుతో వందలాది మందికి ప్రత్యక్షంగా, వేలాది మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. స్థానిక వ్యాపారాలు పుంజుకుంటాయని చెబుతున్నారు. పెండింగ్‌లో ఉన్న రైల్వే లైన్ల నిర్మాణం, స్టేషన్ల ఆధునీకరణ పనులు వేగంగా పూర్తవుతాయని.. కొత్తగూడెం రైల్వే డివిజన్ ఏర్పాటు కేవలం రవాణా సౌకర్యమే కాకుండా, వెనుకబడిన ఏజెన్సీ ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ఒక గ్రోత్ ఇంజిన్‌లా పనిచేస్తుందని అంటున్నారు.

## 2027 నాటికి మామునూరు ఎయిర్ పోర్ట్



**వరంగల్ :** హైదరాబాద్ లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం దేశంలోనే ప్రఖ్యాతి పొందింది. అయితే ఇప్పుడు తెలంగాణలోని మరో ఎయిర్ పోర్ట్ నిర్మాణంతో మరోసారి విమాన రంగంలో ప్రత్యేక గుర్తింపు సాధించే అవకాశం ఉందని కొందరు అంటున్నారు. వరంగల్ జిల్లా మామునూరు ఎయిర్ పోర్ట్ నిర్మాణానికి సంబంధించి సాంకేతిక సహాయం అందించేందుకు వరంగల్ నీట్ కు ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా బాధ్యతలను అప్పగించింది. ఇప్పటికే ఎయిర్‌పోర్ట్ నిర్మాణానికి సంబంధించి భూ సేకరణను పూర్తి చేసి రాష్ట్ర ప్రభుత్వానికి అందజేయగా.. తదుపరి చర్యల్లో భాగంగా సాంకేతిక సహాయం తో పాటు సూపర్వైజింగ్ చేయాలని ప్రభుత్వం నీట్ ను కోరింది. దీంతో ఈ ఎయిర్‌పోర్ట్ పై ఇప్పుడు ఆసక్తిగా చర్చ సాగుతోంది.వరంగల్ జిల్లాలోని మామునూరు లో ఎయిర్ పోర్టు నిర్మాణానికి రూ. 850 కోట్లు అవసరం ఉండనుంది. ఇందులో ఆధునిక టెర్మినల్ భవనానికి, రహదారి ఏర్పాట్లకు, ట్రాఫిక్ కంట్రోల్ తో పాటు ఫైర్ సేఫ్టీ వంటి సదుపాయాలను ఏర్పాటు చేయనున్నారు. మొత్తంగా 2027 చివరి నాటికి ఈ ఎయిర్‌పోర్ట్ నుంచి విమాన సర్వీసులు ప్రారంభించాలన్న లక్ష్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసుకుంది. అయితే ఈ ఎయిర్‌పోర్ట్ నిర్మాణంతో వరంగల్ అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని కొందరు అంటున్నారు. ముఖ్యంగా ఈ ప్రాంతాల్లో ఐటీ సెక్టార్ ఎదిగేందుకు ఆస్కారం ఎక్కువగా ఉందని చెబుతున్నారు. ఎయిర్‌పోర్ట్ నిర్మాణంతో ఇక్కడ పెట్టుబడులు పెరిగే అవకాశం ఉందని అంటున్నారు.అలాగే ఇక్కడ మెగా టెక్స్టైల్ పార్క్ కూడా ఏర్పాటు కావడంతో ఇది అంతర్జాతీయంగా కనెక్ట్ అయ్యే అవకాశం ఉందని అంటున్నారు. ఇలా పరిశ్రమలు, కంపెనీలు ఏర్పాటుతో ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని చెబుతున్నారు. ఉత్తర తెలంగాణలోని ఎయిర్‌పోర్ట్ ప్రత్యేకంగా నిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది.1930 లా కాలంలో ఈ ఎయిర్ పోర్టును ప్రారంభించారు. మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ పై అజాం జాహి మిల్స్ వంటి పరిశ్రమల సహాయంగా దీనిని ఏర్పాటు చేశారు. రెండో ప్రపంచ యుద్ధంలో బ్రిటిష్ సైన్యం 1948 ఆపరేషన్ పోలో లో భాగంగా ఉపయోగించారు. 1959లో జవహర్లాల్ నెహ్రూ కూడా ఇక్కడ దిగినట్లు చరిత్ర తెలుపుతుంది. ఈ ఎయిర్‌పోర్టు పునరుద్ధరణకు 2025లో కేంద్రం ఆమోదం తెలిపింది. మొత్తం 950 ఎకరాల్లో నిర్మిస్తున్న ఈ ఎయిర్‌పోర్టులో దేశీయ విమాన సేవలు ప్రారంభమయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది.

## సంపాదకీయం

# నక్సలిజం తెరమరుగైనదా?

పోలీసు పతాక దినోత్సవం పోలీసుల త్యాగాలను స్మరించు కోవడానికి, వారి సేవలను గౌరవించడానికి ఒక ముఖ్యమైన రోజు. శాంతి భద్రతలను పరిరక్షించడంలో, నేరాలను నియంత్రించడంలో, ప్రజలను రక్షించడంలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తారు. ఈ క్రమంలో వారు అనేక సార్లు తమ ప్రాణాలను సైతం పణంగా పెడుతుంటారు. పోలీసు పతాక దినోత్సవం వారి ధైర్యసాహసాలకు, నిస్వార్థ సేవకు గుర్తుగా నిలుస్తుంది. నాటి కమ్యూనిస్టుల, రజాకార్ల కార్యకలాపాలకు అనంతర పీపుల్స్ వార్ ఉద్యమానికి కేంద్ర బిందువై, విప్లవాల పురిటి గడ్డగా పేరెన్నిక గని, రైతు కూలీల సంఘాల స్థాపనకు అజ్ఞాత తీవ్రవాద ఉద్యమానికి ఊపిరులూది, పీపుల్స్ వార్ వ్యవస్థాపక భాగస్వామ్య నేత, మావోయిస్టు కేంద్ర కమిటీ మాజీ కార్యదర్శి ముప్పాళ లక్ష్మణ్ రావు అలియాస్ 'గణపతి' జన్మస్థలమైన జగిత్యాల జిల్లాలో గత దాదాపు రెండు దశాబ్దాలుగా 'వార్' కార్యకలాపాలు తెర మరుగైనాయి. పోరాటాల పురిటి గడ్డపై భూమికోసం, భుక్తికోసం, విముక్తి కోసం దున్నే వాడిదే భూమి నినాదంతో ప్రారంభించి, రైతు కూలీ సంఘాల స్థాపన ద్వారా వేళ్ళూనుకుని, 1977లో జగిత్యాల జైత్ర యాత్ర పేరున కాగడాల ప్రదర్శన ద్వారా బల ప్రదర్శన గావించి, పలు సమస్యలపై పోరాటాలను నిర్వహించడం ద్వారా ప్రజల మద్దతును కూడగట్టుకుని, తన నిరాటంక కార్యకలాపాలను విస్తరించుకున్న పీపుల్స్ వార్ కార్యకలాపాలు ఈ ప్రాంతంలో క్రమేపీ పూర్తిగా కను మరుగైనాయి. నిరంతర వ్యూహాలు, ఎత్తుగడలు, ఎత్తుకు పై ఎత్తులతో పీపుల్స్ వార్ పోలీసుల ఆధిపత్య పోరులో 'వార్' ఉద్యమ చరిత్రలో ఏనాడూ లేని విధంగా నాటి సిఎం రాజశేఖర రెడ్డి హయాంలో తీవ్ర నిర్బంధాన్ని ఎదుర్కొని జగిత్యాల జిల్లాలో ఉనికిని కోల్పోయింది. రాజ్యాధికారమే అంతిమ లక్ష్యంగా, సాయుధ పోరాటమే ధ్యేయంగా, రాష్ట్రం లోనే ప్రప్రథమంగా 1985 జూలై 23న సాయుధ కానిస్టేబుల్ కోమల్ రెడ్డిని ధర్మపురి క్షేత్ర నడి బొడ్డున ప్రజల సంచారం మధ్యన కాల్చి చంపి, బీర్పూర్ లో వంగపెల్లి తిరుపతి రావును హతమార్చి, నాటి జగిత్యాల డీఎస్పీ వేణు గోపాల కృష్ణ, సీఐ నర్సింగ్ రావు పోలీసు ఉన్నతాధికారుల రాకను ఊహించి, 1989 సెప్టెంబర్ 13న మందు పాతరలను పేల్చి 18 మంది అమాయకుల మృతికి కారణమై పోలీసులే లక్ష్యంగా, పోలీసు వ్యవస్థకు సవాలు విసిరిన పీపుల్స్ వార్, ఎన్ కౌంటర్లు, అరెస్టులు, లొంగుబాట్లు, అంతర్గత సమస్యలు, సమన్వయ రాహిత్య కారణాలుగా ఈ ప్రాంతం నుండి కాలక్రమేణ నిష్క్ర మించింది. ముఖ్యంగా కొంతకాలం పాటు అడ్డూ అదుపూ లేకుండా, ఈ ప్రాంతంలోని పలు మండలాల లోని గ్రామాలపై గట్టి పట్టు కలిగి, పలు హత్యలు, దహనాలు, దగ్గాలు, కరవు దాడులలాంటి అనేక హింసాత్మక సంఘటనలకు పాల్పడి, తమ ఆధిపత్యాన్ని చాటి చెపుతూ, పోలీసులకు పెను సవాలుగా మారిన అరికెల్ల శంకర్ అలియాస్ 'భూపతి' నేతృత్వం లోని మల్యాల దళం 1990 ఆగస్టు 19న మల్లన్నపేట వద్ద జరిగిన భారీ ఎన్ కౌంటర్లో దళ డెప్యూటి కమాండర్ మరాతా రవి, భూపతి భార్య లక్ష్మి, విలాసాగర్ విజయలక్ష్మి, సూర్యం, భారతక్క, సంధ్య, రాజయ్య అనే ఆరుగురు దళ సభ్యులను ఏకకాలంలో పోగొట్టు కోవడం ద్వారా వార్ కార్యకలాపాలు కనుమరుగు కాగా, 2000 సెప్టెంబర్ 20న మంథని, ముత్తారం ప్రాంతంలోని దుబ్బలపాడు వద్ద పోలీసుల చేతిలో అరికెల్ల శంకర్ అలియాస్ భూపతి మృతి చెందడంతో మల్యాల దళం శకం ముగిసింది. అనంతర పరిణామాలలో అనూహ్యంగా 2002 జూలై 2వ తేదీన ధర్మపురి మండలంలోని నేరేళ్ల గ్రామ శివారులోని సంకెన బోరు గుట్టపై, కరుడు కట్టిన తీవ్రవాది, పోలీసులకు సింహ స్వప్నంగా మారిన కరీంనగర్ పశ్చిమ డివిజన్ కార్యదర్శి, ఉత్తర తెలంగాణ స్పెషల్ జోన్ కమిటి సభ్యురాలు న్యాలకొండ రజిత అలియాస్ 'పద్మక్క' తో బాటు లక్ష్యాన్ని ఛేదించడంలో గురి తప్పని నేర్పరిగా భావించ బడిన సాగర్, విక్రం, మానసలు పోలీసు కాల్పులలో అసువులు బాయడం వార్ కు అశని పాతమైంది. ఆ తరువాత నాటి జిల్లా ఎస్పీ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు అనుసరించిన కఠిన వైఖరి మూలంగా, నిత్య నిర్బంధాన్ని ఎదుర్కొంటూ, పీపుల్స్ వార్ జగిత్యాల ఏరియా కమిటీ కార్యదర్శి గిరి రవీందర్ అలియాస్ 'జనార్ధన్' ఎదురు కాల్పుల మృతితో ఈప్రాంతంలో 'వార్' కార్యకలాపాలు అడ్డుకట్ట పడింది. ప్రప్రథమంగా పీపుల్స్ వార్ చేతిలో ధర్మపురి క్షేత్రంలో కాల్చి చంపబడిన సాయుధ కానిస్టే కోమల్ రెడ్డి, బట్టపెల్లి – పోతారం మధ్య పాతరలో ప్రాణాలను కోల్పోయిన పోలీసులు శ్రీనివాస్, ప్రకాశ్, రాజయ్యలతో పాటు ధర్మపురి ప్రాంతంలో వార్ నక్సల్స్ చేతిలో హతమైన జోగినిపెల్లి వసంతరావు, కొండపల్లి జగన్నాథ రావు, పెద్దనవేని రాయమల్లు, రాగయ్య, బసవరాజు అంజయ్య, మహేశ్, ఉమాపతిరావు రామడుగు జనార్ధన్రా రావు, మూల సత్తయ్య, ఫహీం, సుంకసాని జలందర్ రావు, సుద్దాల వెంకటి, పొనగంటి ప్రభాకర్, షేక్ మహబూబ్ అలీ, కొండపెల్లి వాసుదేవరావు, బొడ్డు శంకరయ్య, గొల్లపెల్లి మండలంలో కందుకూరి శంకరయ్య, మూల జగన్, పబ్బనవేని రాజ కటారి సత్యనారాయణరావు, ముదాం ఆది రెడ్డి, మరియు సారంగాపూర్ మండల వాస్తవ్య లైన గంగాధర సుధాకర్ రెడ్డి, నలిమల మల్లయ్య, లెక్కల గంగారెడ్డి, మడిగెల మాధవ రెడ్డి, వేల దేవరావు, అన్నమనేని మనోహర్రావు, కంకణ బాలయ్య, రామడుగు నర్సింగరావు, చంద్రశేఖర్రావు, బాలె చిరంజీవి, సబ్బ నర్సయ్య, నూతులు రాఘవరెడ్డి, పడిగల మాధవరెడ్డి, ఎడమల మాధవరెడ్డి, కల్లెం వెంకటరెడ్డి, ఓల్లాల భూమయ్య తదితరులు తీవ్ర వాదుల చేతుల్లో ఆయువు తీరకమున్నే అస్తమించారు.

# వైభవం మహాలక్ష్మి రథోత్సవం

కొల్హాపూర్ మహాలక్ష్మి రథోత్సవం ప్రతి సంవత్సరం చైత్ర మాసంలో చైత్ర పౌర్ణమి రోజున ఈ ఉత్సవం జరుగుతుంది. ఈ ఏడు ఏప్రిల్ 2వ తేదీన గురువారం లక్ష్మి దేవి మూర్తిని కలిగి ఉన్న రథాన్ని రాత్రి 7:30 నుండి ఊరేగింపుగా తీసుకు వెళతారు.. ఈ సందర్భంగా వెండి రథాన్ని ప్రత్యేక దీపాలు, పూలతో అలంకరించారు. హిందూ సాంప్రదాయంలో లక్ష్మీదేవిని పూజించడం సర్వత్రా కనిపించే దయినా, అనునిత్యం పూజలందుకునే శ్రీమహాలక్ష్మికి మన దేశంలో విడిగా వున్న ఆలయాలు తక్కువే. లక్ష్మీదేవికి ప్రత్యేకించి వున్న ఆలయాలలో కొల్హాపూర్ ఆలయం ముఖ్యమయినది. ఈ ఆలయం మహారాష్ట్రలోని కొల్హాపూర్ లో పంచగంగ నది ఒడ్డున బెంగళూరు మరియు పూణే మధ్య జాతీయ రహదారిపై ఉంది. ఇది అమ్మవారి అష్టాదశ శక్తి పీఠాలలో ఏడవది. స్కాంద పురాణం, దేవీ భాగవతాలలోఈ క్షేత్రాన్ని కరవీర నగరమని, దేవిని కరవీర మహాలక్ష్మి అని ప్రస్తుతించారు. పరమశివుడికి కాశీ ఎలా అవిముక్త క్షేత్రమో, శ్రీ మహావిష్ణువుకి, లక్ష్మీదేవికి ఇది అవిముక్త క్షేత్రం. వారీ క్షేత్రాన్ని ఎప్పుడూ విడవకుండా వుంటారు. అగస్త్య మహాముని అచంచల శివభక్తుడు. ఏటా కాశీ వెళ్లి విశ్వనాథుణ్ణి దర్శించుకునేవాడు. వృద్ధాప్యంలో అగస్త్యుడికి సుదూరంలో ఉన్న కాశీనగరాన్ని దర్శించుకోవడం కష్టమనిపించి, శివుడి గురించి తపస్సు చేయగా, శివుడు ప్రత్యక్షమై, వరం కోరుకోమన్నాడు. అగస్త్యుడు తాను వయోభారంతో ఏటా కాశీలో ఉన్న విశ్వనాథుణ్ణి దర్శించుకోలేక పోతున్నానని, కాశీకి ప్రత్యామ్నాయంగా తనకో క్షేత్రాన్ని చూపిస్తే, అక్కడే తాను శివుణ్ణి దర్శిస్తానని కోరాడు. కాశీతో సమానమైన ప్రాశస్త్యం గల నగరం కొల్హాపురమని, అక్కడ శ్రీ మహాలక్ష్మి అమ్మవారు కొలువై ఉన్న క్షేత్ర సందర్శనం తనను కాశీలో దర్శించుకున్నంత పుణ్యఫలాల నిస్తుందని చెప్పాడట. శివుని ఆనతిమేరకు అగస్త్యుడు కొల్హాపూర్లో మహాలక్ష్మిని, అతిబలేశ్వం స్వామిని దర్శించి పునీతుడయ్యాడని ఇక్కడి స్థలపురాణాల ద్వారా స్పష్టం అవుతున్నది. ప్రళయకాలంలో శివుడు తన త్రిశూలంతో కాశీ పట్టణాన్ని ఎత్తి రక్షించినట్లు, మహాలక్ష్మి ఈ క్షేత్రాన్ని తన కరములతో ఎత్తి రక్షించింది. అందుకే ఆమె కరవీర మహాలక్ష్మి అయింది అంటారు. భృగు మహర్షి చేసిన అవమానాన్ని తట్టుకోలేని మహాలక్ష్మి వైకుంఠాన్ని విడిచి సహ్యాద్రి పర్వత ప్రాంతంలోని కొల్హాపూర్లో వెలిశారని ఒక కథ. శంకరాచార్యులవారు ఈ ఆలయాన్ని దర్శించి ఇక్కడ శ్రీ చక్రాన్ని స్థాపించారు. తర్వాత విద్యాశంకర భారతి ఈ క్షేత్ర వైశిష్ట్యాన్ని గుర్తించి ఇక్కడ ఒక మఠం నిర్మించారు. దత్తాత్రేయుడు ప్రతి రోజూ మధ్యాహ్నం ఇక్కడ భిక్ష చేస్తారని ప్రతీతి. దానికి చిహ్నంగా ఇక్కడ



ఆయనకి ఉపాలయం వున్నది. షుమారు 6 వేల సంవత్సరాల క్రితం ఆలయంగా భావిస్తారు. తర్వాత అనేక రాజుల సమయాలలో అభివృద్ధి చెందిన ఈ మందిరం విశాల ప్రాంగణంలో హేమాడ్ పంత్ శైలిలో, శిల్పకళా నైపుణ్యంతో నిర్మింప బడింది. 7 వ శతాబ్దం లోని ఈ దేవాలయాన్ని చాళు క్య వంశ రాజైన కరన్దేవ్ తిరిగి చాలాకాలం తరువాత దీని నిర్మాణాన్ని చేపట్టారు. ఈ పవిత్ర స్థల నిర్మాణ శైలి హేమండ్ పతి ప్రేరణతో చేయబడింది. ఈ ఆలయాన్ని యాదవ వంశీయులు 8 వ శతాబ్దంలో మరింత అందంగా తీర్చిదిద్దారని చెపుతారు. ఈ నగరాన్ని కోల్పూర్ అని కోల్గిరి అని, కొలదిగిరి పట్టణ్ అని పిలిచేవారు. 'కొల్లా' అంటే 'లోయ'అని, 'పూర్' అంటే పట్టణమనే అర్థంలో ఈ క్షేత్రం విలసిల్లిందని చెబుతారు. కొల్హాపూర్ క్షేత్రాన్ని 1359వ సంవత్సరం వరకు శివాజీ మహారాజు పూర్వికులు పాలించగా, 17వ శతాబ్దంలో ఛత్రపతి శివాజీ ఏలుబడిలో దినదిన ప్రవర్ధమానమైందని తెలుస్తోంది. నాలుగు దిక్కులా ముఖ ద్వారాలు కలిగి ఆలయం 5 గోపురాలకింద వుంటుంది. మధ్యలో ఒక గోపురం, నాలుగు దిక్కులా నాలుగు గోపురాలు. తూర్పు గోపురం కింద మహాలక్ష్మి, మధ్య కుమార మండపం, పడమర గణపతి, ఉత్తర దక్షిణ గోపురాల కింద మహాకాళి, మహా సరస్వతి కొలువుతీరి వున్నారు. ఉపాలయాలలో వెంకటేశ్వరస్వామి, నవగ్రహాలు, రాధాకృష్ణ, కాలభైరవ, వినాయకుడు, సింహవాహిని, తుల్జాభవాని వగైరా అనేక దేవీ దేవతలున్నారు. గర్భగుడిలో అమ్మవారి విగ్రహం సుమారు ఆరడుగుల చదరంగా ఉన్న ఎత్తైన వేదిక మీద రెండడుగుల పీఠం, దానిమీద మహాలక్ష్మి కూర్చొని ఉన్న భంగిమలో ఉంటుంది. చతుర్భుజి. నాలుగు చేతులలో పండు, గద, డాలు, పానపాత్ర ధరించి వుంటుంది మూడడుగుల ఎత్తున్న మూర్తి, అనేక ఆభరణాలతో సుసజ్జిత. చాలా అందంగా ఆకర్షణీయంగా ఉంటుంది. వెనుక సింహ వాహనము కనబడుతుంది. మూలవిరాట్ పడమటి ముఖంగా వుంటుంది. ఇక్కడ సూర్యకిరణాలు ప్రతిరోజూ దేవతా విగ్రహానికి బంగారు సొగసులు అందిస్తూ తాకే విధంగా ఈ ఆలయం నిర్మించబడింది. సంవత్సరానికి 2, 3 సార్లు...సూర్యాస్తమయం అయినపుడు సూర్యుని కిరణాలు ఈ కిటికీ గుండా ప్రతి సంవత్సరం 21 మార్చి, 21 సెప్టెంబరు లలో మూడు రోజులపాటు విగ్రహంపై పడతాయి. పడమటి దిక్కులోగల చిన్న కిటికీగుండా అమ్మవారి ముఖాన్ని తాకుతాయి. ఈ ప్రత్యేక దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో వస్తారు. గర్భగుడి గోడపై శ్రీచక్రం వుండటం ఇక్కడ ప్రత్యేకం...మొదట ఒక్క మహాలక్ష్మినే ప్రతిష్టించారు. తర్వాత 11వ శతాబ్దంలో గండరాదిత్య హయాంలో మరమ్మత్తులు, ప్రదక్షిణబాట, మహాకాళీ, మహాసరస్వతి ప్రతిష్ట జరిగాయి. మూలవిరాట్ కి మహాకాళికి మధ్య మహలక్ష్మి యంత్రం స్థాపించ బడింది. దీనిపైన గాజుపలక వుండటంతో భక్తులు దర్శించుకోవటానికి వీలుగా వుంటుంది. మహారాష్ట్రీయులకు కొల్హాపూర్ మహాలక్ష్మి అత్యంత పవిత్ర యాత్రాస్థలం. వీరు అమ్మవారిని 'అంబాబాయి' అని పిలుస్తారు. అమ్మవారికి రోజూ అయిదు సార్లు అర్చన జరుగుతుంది. ఉదయం అయిదు గంటలకు శ్రీ మహా లక్ష్మి దేవికి సుప్రభాత సేవ చేస్తారు. కాకడ హారతి ఇస్తారు. ఉదయం ఎనిమిది గంటలకు షోడశోపచార పూజ నిర్వహిస్తారు. మధ్యాహ్నం, సాయంత్రాలలో పూజ, శేజ్ హారతి జరుపుతారు. అమ్మవారికి ప్రతి శుక్రవారం ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. చైత్రమాసంలో వచ్చే పౌర్ణమితో పాటుగా నవరాత్రులపుడు అమ్మవారికి వేడుకలు జరుపుతారు. ప్రతి శుక్రవారం సాయంత్రాలలో, పౌర్ణమి నాడు, అమ్మవారిని ఆలయం వెలుపల ఊరేగిస్తారు.

# బహు ప్రత్యేకతల సమాహారం ఒంటిమిట్ట కోదండ రామాలయం

దుష్టశిక్షణ కోసం, శిష్ట రక్షణ కొరకు శ్రీ మహా విష్ణువు యుగయుగాలలో అవతరిస్తూ ఉంటాడు. త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడుగా అవతరించి దండ కారణ్యంలో సీతాలక్ష్మణ సమేతుడై సంచరించాడు. సీతాదేవి దప్పిక తీర్చడానికి భూమిలోనికి బాణం వేయగా నీటి బుగ్గ పుట్టింది. అదే ఒంటిమిట్టలోని రామతీర్థం అయింది. సీతాన్వేషణ కోసం, రావణ సంహారం కోసం శ్రీరామ చంద్రునికి సహకరించిన హనుమత్, సుగ్రీవాదులతో పాటు జాంబవంతు డున్నాడు. ఆయన ద్వాపరయుగం లోనూ ఉండి శ్రీ కృష్ణ భగవానునికి తన కూతురునిచ్చి పెండ్లి చేశాడు. ఆ జాంబవంతుడు సేవించిన సీతాలక్ష్మణ సమేత శ్రీ రామచంద్రుడే నేడు ఒంటిమిట్ట గుడిలో కొలువై ఉన్నాడు. ఒకే రాతిపై సీతారామ లక్ష్మణ దేవతా మూర్తులుండడం వల్ల ఒంటిమిట్టను ఏకశిలా నగరం అని కూడా అంటారు. కోదండ రామాలయం భారతదేశంలోని ఆంధ్ర రాష్ట్రంలోని వై ఎస్ ఆర్ కడప జిల్లా వొంటిమిట్ట మండలంలో వొంటిమిట్ట పట్టణంలో ఉన్న రామ దేవునికి సంబందించిన హిందూ దేవాలయం.. క్రీ.శ.1356లో బుక్కరాయలు ఆలయాన్ని ప్రారంభించాడు. ఆ తరువాత కాలంలో విజయ నగర రాజులు, చాళుక్య రాజులు క్రమంగా గుడికి అంతరాలం, రంగమంటపం, మహా ప్రాంగణం, గోపురాలు, రథం నిర్మించారు. ఒంటిమిట్ట చుట్టుప్రక్క గ్రామాల రాబడి ఆలయ కైంకర్యాలకు వినియో గించారు. ఈ దేవాలయం మూడు దఫాలుగా నిర్మించారు. 14 శతాబ్దంలో ప్రారంభమై 17 శతాబ్దానికి పూర్తి అయినట్లు ఇక్కడ ఉన్న శాసనాలు తెలుపుతున్నాయి విజయ నగర నిర్మాణ శైలిని పోలి ఉన్న ఆలయం ఇది. ఒంటడు, మిట్టడు అనే ఇద్దరు దొంగలు ఇక్కడ రాముణ్ణి కొలిచి తమ వృత్తిని మానుకుని నిజాయితీగా బ్రతికారని, వారి పేరు మీదుగానే ఒంటిమిట్ట అని పేరు వచ్చిందని ఇంకొక కథనం కూడా ఉంది. మిట్టను సంస్కృతంలో శైలమంటారు. ఈ ఆలయంలో సీతా రామ లక్ష్మణులు ఒకే రాతిలో చిత్రించబడ్డారు. కాబట్టి ఏకశిలా నగరమనీ పేరు వచ్చింది. హనుమంతుడు లేని రామాలయం భారత దేశంలో ఇదొక్కటే. ఈ గ్రామాన్ని గురించి తొలి తెలుగు యాత్రాచరిత్రయైన కాశీయాత్ర చరిత్రలో ప్రస్తావనలున్నాయి. ఆ గ్రంథకర్త ఏనుగుల వీరాస్వామయ్య కాశీ యాత్రలో భాగంగా మజిలీలైన అత్తిరాల నుంచి భాకరాపేట వెళ్ళే మార్గ మధ్యలో ఒంటిమిట్టను దాటి వెళ్ళారు. దీనివల్ల 1830 నాడు గ్రామ స్థితిగతులు తెలియవస్తున్నవి. అప్పటికి గ్రామంలో నాల్గుపక్కల కొండలే కలిగిన భారీ చెరువున్నది. చెరువు కట్టమీద ఉన్న బాటపైనే వారి ప్రయాణం సాగింది. ఆ ఒంటిమిట్టలో చూడ చక్కనైన గుళ్ళు ఉన్నాయన్నారు. గ్రామంలో ఓ ముసాఫరుఖానా యాత్రికుల నిలయం ఉండేదని, అప్పటికే అది బస్తీ గ్రామమని పేర్కొన్నారు. రామ లక్ష్మణులు చిన్నపిల్లలుగా



ఉన్నప్పుడు, విశ్వామిత్రుడు వారిని తమ యాగరక్షణకు తీసుకు వెళ్ళాడు. సీతారామ కల్యాణం జరిగాక కూడా, అలాంటి సందర్భమే ఒకటి ఏర్పడింది. అప్పుడు మృకండు మహర్షి, శృంగి మహర్షి రాముని ప్రార్థించడంతో దుష్టశిక్షణ కోసం, ఆ స్వామి సీతా లక్ష్మణ సమేతుడై అంబుల పొది, పిడిబాకు, కోదండం, పట్టుకుని ఈ ప్రాంతానికి వచ్చి యాగ రక్షణ చేశాడని పురాణం చెబుతుంది. అందుకు ప్రతిగా ఆ మహర్షులు సీతారామ లక్ష్మణుల విగ్రహాలను ఏకశిలగా చెక్కించారనీ, తరువాత జాంబవంతుడు ఈ విగ్రహాలను ప్రాణప్రతిష్ఠ చేశారనీ ఈ ప్రాంత ప్రజల విశ్వాసం. ఆలయ మండపంలో 32 స్తంభాలు ఉన్నాయి. ఈ ఆలయ ప్రధాన విగ్రహం రాముడు కోదండ రామ స్వామిగా పూజించబడ్డాడు. కుడి చేతిపై విల్లు, ఎడమ చేతిలో బాణం, ఒకే రాతితో చేసిన సీత మరియు లక్ష్మణుడితో పాటు నిలబడి ఉన్న భంగిమలో ఉన్నాడు. ఇక్కడ పరమేశ్వరుని లింగం, వినాయకుడు, సుబ్రహ్మణ్యస్వామి, భ్రమరాంబ, నందీశ్వరుడు, భృంగీశ్వరుడు, కాల భైరవుల విగ్రహాలు కొలువై ఉన్నాయి. ఎందరో మహాకవులు శ్రీరామచంద్రుని కరుణకు పాత్రులైనారు. పోతన ఇక్కడే భాగవతాన్ని తెనిగించి నట్లు చెపుతారు. అయ్యలరాజు తిప్పయ్య ఒంటిమిట్ట శ్రీ కోదండ రామునిపై రఘువీర శతకం రచించి, అంకిత మిచ్చారు. రామభద్ర కవి రామాభ్యుదయమును రచించారు. నల్లకాల్వ అయ్యప్ప ఒంటిమిట్ట రాముని వరం పొంది వరకవి అయ్యారు. ఉప్పుగుండూరు వేంకటకవి ఒంటిమిట్ట దశరథరామ శతకం రచించారు. ఆంధ్రవాల్మీకిగా ప్రసిద్ధి పొందిన వావిలికొలను సుబ్బారావు గారు ఆంధ్రవాల్మీకి రామాయణం మందర వ్యాఖ్యతో రచించారు. తాళ్ళపాక అన్నమయ్య రామునిమీద సంకీర్తన చెప్పారు. శ్రీ కోదండ రామస్వామి వారి దేవాలయాన్ని దేవదాయ ధర్మాదాయశాఖ నుంచి 9-9-2015వ తేదీన తిరుమల తిరుపతి దేవస్థానం విలీనం చేసుకున్నది. స్వామి వారి క్షేత్రంలో ఏటా శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరుగుతాయి. ఒంటిమిట్టలో ప్రతి సంవత్సరం చైత్ర శుద్ధ నవమి నుండి బహుళ విదియ దాకా బ్రహ్మోత్స వాలు జరుగుతాయి. వైఎస్సార్ కడప జిల్లాలోని ఒంటిమిట్టలో జగదభిరాముడి వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. చతుర్దశి నాడు కళ్యాణం, పౌర్ణమి నాడు రథోత్సవం ఉంటాయి. ఈ ఉత్సవాల్లో భాగంగా ఏప్రిల్ 2న రథోత్సవం, ఏప్రిల్ 4న చక్రస్నానం, ఏప్రిల్ 5న పుష్పయాగము నిర్వహించనున్నారు.

# రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలి.

రోడ్డు ప్రమాదాల నివారణలో డ్రైవర్ల బాధ్యత కీలకము.
అసిఫాబాద్ జిల్లా పోలీస్
కార్యాలయంలో అరైవ్ అలైవ్ కార్యక్రమం.
కొమరం భీమ్ అసిఫాబాద్ జిల్లా ఏఎస్పీ చిత్తరంజన్.





**కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఏప్రిల్ 01,(పద్మక్రాంతి ప్రతినిధి ):** రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా జిల్లా ఎస్పీ నికిత పంత్ ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆసిఫాబాద్ డౌన్ పోలీసుల ఆధ్వర్యంలో అరైవ్ అలైవ్ కార్యక్రమం నిర్వహించారు. ఆసిఫాబాద్ పట్టణ కేంద్రం లోని ఆటో, ట్రాలీ డ్రైవర్లకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ హాజరై పలు అంశాలు వివరించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారానే రోడ్డు ప్రమాదాలను తగ్గించవచ్చని, నిర్లక్ష్యపు డ్రైవింగ్, అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం వంటి కారణాలవల్లే ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, ముఖ్యంగా ఆటో మరియు ట్రాలీ డ్రైవర్లు మరింత జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వాహనాలలో అధికలోడుతో ప్రయాణించడం ప్రమాదాలకు దారితీస్తుందని, ముఖ్యంగా జాతీయ రహదారులపై హెవీ లోడ్ తో ప్రయాణించరాదని, ప్రయాణికుల భద్రతను దృష్టిలో ఉంచుకొని అనుమతించిన పరిమితులలోనే ప్రయాణికులను ఎక్కించుకోవాలని సూచించారు. అలాగే వాహనాల ఫిట్ నెస్, బ్రేకులు, లైట్లు సరిగ్గా ఉన్నాయో లేదో నిరంతరం తనికి చేసుకోవాలని, రాత్రి సమయంలో రెఫ్లెక్టివ్ స్టిక్కర్లు, లైట్లు తప్పనిసరిగా ఉండాలని, ట్రాఫిక్ నియమాలను పాటించకుండా రాంగ్ సైడ్ డ్రైవింగ్, ఆకస్మికంగా ఆపడం, వేగంగా మలుపులు తిప్పడం వంటి ప్రమాదకర అలవాట్లను నివారించాలని సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేయడం నేరమని హెచ్చరించారు. ప్రతి డ్రైవర్ ట్రాఫిక్ నియమాలను పాటిస్తూ తమతోపాటు ఇతరుల ప్రాణాలను కాపాడాలని ఆదేశించారు.

# కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ సిఐటియు నిరసన.

కాగజ్ నగర్ పట్టణంలోని అంబేద్కర్
చౌరస్తా వద్ద సిఐటియు ఆధ్వర్యంలో బ్లాక్ డే.



**కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఏప్రిల్ 01,(పద్మక్రాంతి ప్రతినిధి ):** కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 2026 ఏప్రిల్ 1న దేశవ్యాపిత నిరసన కార్యక్రమాలో భాగంగా బుధవారం సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద బ్లాక్ రిబ్బన్ లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిఐటీయు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆర్. త్రివేణి మాట్లాడుతూ 01.04.2026 నుండి కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను సంపూర్ణంగా రద్దుచేసి వాటి స్థానంలో 4 కోడ్ లను అమలు చేస్తున్నందుకు బ్లాక్ డే ఇదిఅని 4 లేబర్ కోడ్లు అమలయితే దేశంలోని 47 కోట్ల మంది అసంఘటితరంగ కార్మికులు 25 కోట్ల మంది సంఘటితరంగ ఉద్యోగ కార్మికులు రెక్కలు లేని పక్షుల్లాగా కార్మికులు సరైన చట్టాలు అమలు కాక అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతారు అని అన్నారు. ఈ దేశంలో కార్మికవర్గం దేశ స్వాతంత్ర్యానికి పూర్వం నుండే స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అనేక పోరాటాలు చేసి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను పాతర వేస్తూ, ప్రశ్నించే గొంతులకు తాళాలు వేసినట్లు, వెలిగెత్తి చాటుతున్న చేతులకు సంకెళ్ళు వేసినట్లు, గొంతువిప్పి తమ హక్కుల సాధనకు నినదిస్తున్న కార్మికలోకం నినాదాల హోరునుండి కేంద్ర ప్రభుత్వం ఉపశమనం పొందుతున్నట్లు భావిస్తుంది అని అన్నారు. తప్పితే ఈ కోడ్లు అమలయితే మరింత కార్మికవర్గం తెగించి పోరాటాలు, ఉద్యమాలు చేస్తుందని, అదే సందర్భంలో దేశవ్యాపితంగా కార్మికవర్గాన్ని ఐక్యం చేసి మరో స్వతంత్ర పోరాటానికి సిద్ధం అవుతారని,కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. సిఐటియు సీనియర్ నాయకులు ముంజం శ్రీనివాస్ మాట్లాడుతూ బిజెపి పాలనలో ప్రజల ఆర్థిక వ్యవస్థ దిగజారుతుందని, నిరుద్యోగం, నిత్య దరిద్రం, సామాన్య ప్రజల ప్రజాస్వామ్య హక్కులపై దాడులు జరుగుతున్న విద్వేషపూరిత ప్రచారాల నేపథ్యం, సంఘాలు ఏర్పర్చుకొనే హక్కును కాలరాయటం, సమ్మె చేసే హక్కును, నిరసనలు తెలియజేసే హక్కును నిర్దాక్షణ్యంగా బిజెపి ప్రభుత్వం అనిచివేస్తుంది అని అన్నారు. బిజెపి పాలనలో ఆదానీ, అంబానీలకు కారుచౌకగా రైల్వేలు, ఓడరేవులు, బొగ్గగనులు, చమురు, ఉక్కు రక్షణ, రహదారులు, విమానాశ్రయాలు, బ్యాంకులు, బీమా, టెలికాం, పోస్టల్, అనుశక్తి, విద్యుత్ ఉత్పత్తి, ప్రభుత్వరంగ సంస్థలను విక్రయించింది అని,పేదలు, కార్మికులకు వ్యతిరేకంగా కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తుంది అని అన్నారు. సిఐటియు సిర్పూర్ పేపర్ మిల్ మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రటరీ కూషణ రాజన్న మాట్లాడుతూ వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు వారి ప్రయోజనాల కోసం సామాన్యుల భూములను లాక్కోవడానికి తెచ్చిన 3 నల్ల చట్టాలను రైతుల పోరాటాల వల్ల ప్రభుత్వం వెనుకకు తీసుకున్నప్పటికీ, రైతు వ్యతిరేక విధానాలను కొనసాగిస్తుంది అని అన్నారు. విత్తన చట్టం, విద్యుత్ సవరణ బిల్లు, మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పేరు మార్చి వివిజీ రామ్జీ చట్టం 2025 తీసుకొచ్చి కార్మిక లోకాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం కృషి చేయటాన్ని కార్మికలోకం జీర్ణించుకోవటం లేదు అని అన్నారు. స్థానిక ఎస్ పి ఎం లో లేబర్ కోడ్స్ అమలు కాకా ముందే యాజమాన్యం వాటిని అడ్డు పెట్టొకొని యూనియన్ ఎన్నికలు కాకుండ చేసే ప్రయత్నం చేస్తుంది అని మండిపడ్డారు, లేబర్ కోడ్స్ అమలు అయితే ఎస్ పి ఎం కార్మికులు కట్టు బానిసలు అవుతురు అని అన్నారు. అందుకే కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజా రైతు వ్యతిరేక విధానాలను తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఫిబ్రవరి 12న ఒకరోజు చారిత్రాత్మక సమ్మెను విజయవంతం చేశారు అని, ఇపుడు లేబర్ కోడ్స్ రద్దు చేసేంత వరకు కార్మిక వర్గం పోరాటాన్ని కొనసాగించాలని పిలుపు నిచ్చారు. వ్యవసాయకార్మిక సంఘము జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్ మాట్లాడారు,సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గం సభ్యులు కోట శ్రీనివాస్ మద్దత్తు ప్రకటించారు. ఈ కార్యక్రమం లో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణమాచారి. జిల్లా కోశాధికారి ఈ శంకర్, ఆదివాసీ జిల్లా కార్యదర్శి జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్, సీఐటీయూ జిల్లా నాయకులు సంజీవ్, మల్లేష్,అరుణ, మల్లేశ్వరి,నగరం పద్మ, పావని,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యంగా ఉండాలంటే యువత జిమ్ చేయాలి.

మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.







**మహేశ్వరం, ఏప్రిల్ 1 (పద్మక్రాంతి ప్రతినిధి):** యువత ఆరోగ్యంగా ఉండాలంటే జిమ్ చేయాలని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి సూచించారు. బుధవారం మహేశ్వరం మండల కేంద్రంలోని రిలయన్స్ స్మార్ట్ పాయింట్ అస్త్ర ది రియల్ జిమ్ ను బిఆర్ఎస్ నాయకుడు సభావాత్ సీతారాం నాయక్ కుటుంబ సభ్యులతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. జిమ్ చేయడం వల్ల శారీరకంగా, మానసికంగా బలంగా తయారుకావచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం సర్పంచ్ మునగపాటి నవీన్, ఉపసర్పంచ్ జోరల రమేష్, సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు కర్రోళ్ల చంద్రయ్య, సింగిల్ విండో చైర్మన్ పాండు, వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి మహేశ్వరం పట్టణ శాఖ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కటికల మహేందర్ ప్రధాన కార్యదర్శి కౌకుంట్ల శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ దయానంద్ గౌడ్ ఉపాధ్యక్షుడు దూసకంటి మహేందర్ యూత్ అధ్యక్షుడు పవన్, బిఆర్ఎస్ నాయకులు అంబయ్య, స్వర్ణగంటి ఆనందం, సుధాకర్ రెడ్డి, ఆదిల్, ఎం ఏ. సమీర్, కృష్ణ, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో చికిత్స పొందుతున్న వ్యక్తిని పమర్శించిన,ఏమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి.



**తలకొండపల్లి, ఏప్రిల్ 01, (పద్మక్రాంతి):** తలకొండపల్లి మండలంలోని చౌదర్ పల్లీ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తడిసిన భూపాల్ రెడ్డి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో,బాధపడుతు చికిత్స తీసుకోవడం జరుగుతుంది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణ రెడ్డి హైదరాబాద్ కొత్తపేట్ లోని ఓంన్ని,హాస్పిటల్ కి వెళ్లి పరామర్శించడం జరిగింది. డాక్టర్లకు మెరుగైన వైద్యం అందించాలని తెలుపడం జరిగింది. వారి కుమారులు తడిసిన నరేష్ రెడ్డి, తడిసిన ప్రదీప్ రెడ్డికీ కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనడం తదితరులు జరిగింది.

## ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేత,



**తలకొండపల్లి, ఏప్రిల్ 01, (పద్మక్రాంతి):** మండల పరిధిలోని చుక్కాపూర్ గ్రామపంచాయతీలోని ప్రధాన సమస్యలపై బుధవారం ఎమ్మెల్యే నివాసంలో స్థానిక నేతలు కొంతమంది స్వయంగా కలిసి వినతిపత్రం అందజేశారు.అండర్ డ్రైనేజీ సమస్య,గ్రామానికి 24 గంటల విద్యుత్ సరఫరా,1 లక్ష లీటర్ల సామర్థ్యం కలిగిన తాగునీటి వాటర్ ట్యాంక్, గ్రామంలో మీసేవ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని,నూతనంగా బ్యాంకు శాఖను ఏర్పాటు చేసే విధంగా సహకరించాలని కోరుతూపలు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యేకు అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ.. నాకు కొద్దిగా సమయం ఇస్తే ప్రధాన సమస్యలను తీర్చడానికి సహకరిస్తానని, జటిలమైన సమస్యలుంటే కాస్త సమయం పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు దాసరి యాదయ్య, వార్డు సభ్యులు కాడిగే.లావణ్య చంద్రకుమార్, కాడిగే.రాకేష్ లు తదితరులు పాల్గొన్నారు.

## శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు.

నెలవారి నేర సమీక్ష సమావేశంలో జిల్లా ఎస్పీ నీతిక పంత్.



**కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఏప్రిల్ 01,(పద్మక్రాంతి ప్రతినిధి ):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో బుధవారం జిల్లా ఎస్పీ నీతిక పంత్, జిల్లా పోలీస్ అధికారులతో నెలవారి నేర సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో పాల్గొన్న పోలీసు అధికారులతో ఎస్పీ మాట్లాడుతూ ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ద్వారా నేరస్తులకు శిక్ష పడేవిధంగా చేసి బాధితులకు న్యాయం చేకూర్చాలని సూచించారు. కేసుల విచారణలో జాప్యం చేయరాదని, పోలీస్ అధికారులంతా బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాలతో అధికారులు, సిబ్బంది నిరంతరం గస్తీ కాస్తు ప్రజలకు అందుబాటులో ఉండాలని, డయల్ 100 కాల్స్ కి త్వరితగతిన స్పందించాలని అన్నారు. హనుమాన్ జయంతి సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను చేయాలని సూచించారు. అనంతరం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పెండింగ్లో ఉన్న పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకుని, వారి పురోగతికి కృషి చేయాలన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు, మట్కా, జూదం, బెట్టింగ్ లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లాలోని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని ముఖ్యమైన అన్ని ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రాపర్టీ కేసుల్లో ప్రస్తుతం పోలీస్ శాఖ వినియోగిస్తున్న సాంకేతికతను ఉపయోగించి నేరస్తులను పట్టుకొని సొత్తును రికవరీ చేసి బాధితులకు త్వరితగతిన అందేలా చూడాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా సైబర్ నేరాల్లో నగదును కోల్పోయి నా బాధితులు వెంటనే స్పందించి ఫిర్యాదు చేసినప్పుడు తక్షణమే స్పందించి వారికి అండగా ఉండాలని సూచించారు.

## అక్రమ ఇసుక రవాణాపై జిల్లా యంత్రాంగం కఠిన చర్యలు.

అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ఏడు ట్రాక్టర్లు సీజ్.
కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ హరిత.



**కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఏప్రిల్ 01,(పద్మక్రాంతి ప్రతినిధి ):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో అక్రమ ఇసుక రవాణాపై జిల్లా యంత్రాంగం కఠినంగా వ్యవహరిస్తోంది. కాగజ్నగర్ పెద్ద వాగు ప్రాంతం నుండి రెబ్బెన మండలంలోని రాంపూర్ గ్రామానికి ఎలాంటి అనుమతి పత్రాలు, ట్రాక్టర్ డాక్యుమెంట్లు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను అధికారులు సీజ్ చేశారు. బుధవారం భూగర్భ జలాలు అడుగంటి పోతున్న నేపథ్యంలో అక్రమ ఇసుక రవాణాపై జిల్లా కలెక్టర్ హరిత ఆదేశాల మేరకు ఆసిఫాబాద్ ఏఎస్పీ చిత్తరంజన్ ఆధ్వర్యంలో చర్యలు చేపట్టారు. వెంటనే స్పందించిన అధికారులు మూడు ట్రాక్టర్లను పట్టుకుని సీజ్ చేశారు. అనంతరం ఆసిఫాబాద్ మండల పరిధిలో పెద్ద వాగు సమీపంలో తనిఖీలు నిర్వహించిన ఆసిఫాబాద్ ఎస్సై జాడే శ్యామ్ రావు, కమలాకర్ నేతృత్వంలోని పోలీసు బృందం నాలుగు ట్రాక్టర్లను అదుపులోకి తీసుకుని సీజ్ చేసింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అక్రమ రవాణాపై కఠిన చర్యలతో పాటు ఇసుక తరలించే వారిపై చట్టపరమై. న చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ కె. హరిత హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించి సహజ వనరులను దోపిడీ చేసే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ప్రత్యేక నిఘా ప్రజల సహకారం అవసరం అని, జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా కొనసాగుతున్నదని కలెక్టర్ తెలిపారు. ప్రజలు కూడా ఇటువంటి అక్రమ కార్యకలాపాలను గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

## మైనారిటీ బాలికల పాఠశాలలో షీ టీం అవగాహన కార్యక్రమం.



**కొమరం భీమ్ ఆసిఫాబాద్, ఏప్రిల్ 01,(పద్మక్రాంతి ప్రతినిధి ):** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్ ఆదేశాల మేరకు, ఆసిఫాబాద్ షీ టీమ్, ఆసిఫాబాద్ పట్టణం లోని మైనారిటీ గర్ల్స్ రెసిడెన్షియల్ స్కూల్ అండ్ కాలేజ్ బాబాపూర్ విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షీ టీం సభ్యులు విద్యార్థులకు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ప్రేరణాత్మక తరగతులు నిర్వహించి, ప్రాధాన్యతను వివరించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి వివరించారు. అలాగే సోషల్ మీడియా లో వ్యక్తిగత ఫోటోలు పోస్ట్ చేయవద్దని, ముఖ్యంగా ఇన్స్టాగ్రామ్ వంటి మాధ్యమాల దుష్ప్రభావాలను వివరించారు. సోషల్ మీడియా కారణంగా కలిగే మానసిక ఒత్తిడి, వల్ల చదువు సన్నగిల్లుతుందని అన్నారు. ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే ఆసిఫాబాద్ షీ టీం ఫోన్ నంబర్ 8712670564 కు సమాచారం అందించాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో షీ టీం ఎస్సై బిక్కులాల్, సిబ్బంది స్వప్న, రజని, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

పద్మక్రాంతి
(వాస్తవాలు వెలుగులోకి) తెలుగు దినపత్రిక
STATE NEWS
గురువారం
2 ఏప్రిల్ 2026


# మీ పిల్లలకు కూడా ఇలానే భోజనం పెడతారా?

**మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా రుచి చూసిన కలెక్టర్**
**ఆహార నాణ్యతపై తీవ్ర అసంతృప్తి**
**వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేసిన జిల్లా కలెక్టర్ అంకిత్**



**భద్రాద్రి :** దమ్మపేట మండలంలో జిల్లా కలెక్టర్ అంకిత్ బుధవారం విస్తృత పర్యటన నిర్వహిస్తూ తహసీల్దార్ కార్యాలయం, పలు పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న సేవలు, విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు, ముఖ్యంగా మధ్యాహ్న భోజన నాణ్యతపై సమగ్రంగా ఆరా తీశారు. మొదటగా దమ్మపేట తహసీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్, కార్యాలయంలోని అన్ని విభాగాలను తనిఖీ చేసి, దరఖాస్తుల పరిష్కార విధానంపై అధికారులను ప్రశ్నించారు. వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ప్రజలతో నేరుగా మాట్లాడి, కుల ధృవీకరణ, ఆదాయ, నివాస ధృవీకరణ, రేషన్ కార్డుల వంటి దరఖాస్తుల పురోగతిని తెలుసుకున్నారు. దరఖాస్తులను నిర్ణీత గడువులోనే పరిష్కరించాలని స్పష్టం చేశారు. "మీ సేవ" ద్వారా చెల్లించవలసిన రుసుముల వివరాలను కార్యాలయంలో స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. భూ సమస్యలు, సర్టిఫికెట్ల జారీ వంటి అంశాలు మండల స్థాయిలోనే పరిష్కారం కావాల్సి ఉండగా, ప్రజలు ప్రజావాణి కార్యక్రమానికి ఎందుకు దూర ప్రాంతాల నుంచి రావాల్సి వస్తోందని తహసీల్దార్‌ను ప్రశ్నించారు. సమస్యలను స్థానికంగానే త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రికార్డు రూమ్‌ను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో సమావేశమై, విద్యుత్, మిషన్ భగీరథ, ఇరిగేషన్, వ్యవసాయం, పోలీస్ శాఖల పనితీరును సమీక్షించారు. గ్రామసభల నిర్వహణకు పూర్తి ఏర్పాట్లు చేయాలని, వేసవి కాలంలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం దమ్మపేట తెలంగాణ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాలను పరిశీలించిన కలెక్టర్,ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు వడ్డించేందుకు సిద్ధంగా ఉన్న భోజనాన్ని నేరుగా పరిశీలించారు. మెనూ ప్రకారం ఆ రోజు చికెన్ బగారా రైస్ అందించాల్సి ఉండగా, అది అందుబాటులో లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్, మెనూ పాటించకపోవడంపై సంబంధిత సిబ్బందిని ప్రశ్నించారు. విద్యార్థులకు అందించవలసిన ఆహారాన్ని ఎందుకు ప్రదర్శించడం లేదని వెంటనే ప్రదర్శించాలని ఆదేశించారు. విద్యార్థులకు వడ్డించడానికి సిద్ధంగా ఉన్న ఆహారాన్ని స్వయంగా రుచి చూసిన కలెక్టర్, ఆహార నాణ్యతపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. "మీ పిల్లలకు కూడా ఇలానే భోజనం పెడతారా?" అని ప్రశ్నిస్తూ వంట సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మిల్మేకర్ కూర సరిగా నువ్వు ఉడక పోవడం , రుచి, నాణ్యత లోపించడం పట్ల అసహనం వ్యక్తం చేస్తూ, విద్యార్థులకు పోషక విలువలు కలిగిన నాణ్యమైన ఆహారం అందించాలని, భవిష్యత్తులో నిర్లక్ష్యం పునరావృతమైతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. విద్యార్థులు చేతులు శుభ్రం చేసుకునే ప్రదేశంలో కుళాయిలకు ట్యాప్‌లు లేకపోవడంతో నీరు వృథాగా పోతున్న పరిస్థితిని గమనించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం మందలపల్లి క్రాస్ రోడ్డు వద్ద గల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర పాఠశాలను పరిశీలించిన కలెక్టర్, అక్కడ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందుతున్నందుకు సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులతో మాట్లాడి భోజన నాణ్యత, సదుపాయాలపై వివరాలు తెలుసుకున్నారు. స్టోర్ రూమ్‌ను పరిశీలించి కూరగాయలు, ఆహార పదార్థాల నాణ్యతను తనిఖీ చేశారు. వంటశాలలో గ్యాస్ సిలిండర్ల నిల్వలు, భద్రతా చర్యలపై ఆరా తీసి, భద్రతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం, అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కలెక్టర్ సూచించారు. ఈ పర్యటనలో తహసీల్దార్ రామ్ నరేష్, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎంఈఓ జగదీష్, ఉపాధ్యాయురాలు స్టెల్లా, వార్డెన్ దుర్గ, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ముస్లింలకు ఇచ్చిన ఏ వాగ్దానాన్ని కాంగ్రెస్ సర్కార్ నెరవేర్చడం లేదు



**సిద్దిపేట :** హరీష్ రావు మాట్లాడుతూ కేటాయించిన బడ్జెట్లో సగం కూడా ఖర్చు చేయడం లేదుకెసిఆర్ పాలనలో ముస్లింలా సంక్షేమానికి పెద్దపీట. ముస్లింలకు చిన్న చూపు చూస్తున్న రేవంత్ సర్కార్ ముస్లింలకు అండగా బిఆర్ఎస్మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు.అసెంబ్లీలో ముస్లిం మైనార్టీల కోసం కాంగ్రెస్ సర్కార్ ను నిలదీసిన సందర్భంగా హరీష్ రావు ను కలసి కృతజ్ఞతలు తెలిపిన సిద్దిపేట ముస్లిం మైనార్టీలు. కాంగ్రెస్ సర్కార్ ముస్లిం మైనార్టీలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని నెరవేర్చడం లేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు మండిపడ్డారు. అసెంబ్లీలో ముస్లిం మైనార్టీల కోసం కాంగ్రెస్ సర్కార్ ను నిలదీసిన ఎమ్మెల్యే హరీష్ రావును పట్టణానికి చెందిన ముస్లిం నాయకులతోపాటు మత పెద్దలు కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ. ముస్లిం మైనారిటీల సంక్షేమానికి 4 వేల కోట్లు బడ్జెట్లో పెడతామని చెప్పిన రేవంత్ రెడ్డి సర్కార్ కేవలం 3500 కోట్లు మాత్రమే బడ్జెట్లో పెట్టిందన్నారు. ఇందులో కూడా 1600 కోట్లు మాత్రమే సంక్షేమానికి ఖర్చు చేసిందన్నారు. అదే కెసిఆర్ పాలనలో ముస్లింల సంక్షేమానికి కేటాయించిన బడ్జెట్ ను అత్యధికంగా ఖర్చు చేయడం జరిగిందని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి పాలనలో ఉర్దూ అకాడమిలో పనిచేసే 130 మందికి తొమ్మిది నెలల నుంచి జీతాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. అలాగే ఇమామ్, మౌజాన్లకు 12 వేల జీతభత్యాలు ఇస్తామని నేటికీ ఇవ్వడం లేదన్నారు. ముస్లింలను రేవంత్ సర్కార్ చిన్నచూపు చూస్తుందన్నారు . దేశంలో ఏ రాష్ట్రంలో జరగని విధంగా బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ముస్లింల సంక్షేమానికి పెద్ద పీఠవేశారన్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన టిమ్రిస్ పాఠశాలల్లో 1,20,000 మంది విద్యార్థులు చదువుకునేవారు కానీ కాంగ్రెస్ సర్కార్ వచ్చాక 30,000 మంది విద్యార్థులు తగ్గిపోయారన్నారు. ముస్లింల సంక్షేమానికి చిన్న చూపు చూస్తే బిఆర్ఎస్ చూసుకుంటూ ఊరుకోదని హెచ్చరించారు. బిఆర్ఎస్ ముస్లింలకు అండగా నిలుస్తుంది అన్నారు.

# ఏప్రిల్ 15 లోపు హెచ్.ఎల్.బీ బ్లాక్ నిర్ధారణ పూర్తి

**జనగణన 2027 పై సంబంధిత అధికారులతో సమీక్ష**
**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**



**పెద్దపల్లి :** జనగణన 2027 కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 15 లోపు హెచ్.ఎల్.బీ బ్లాక్ నిర్ధారణ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. జనగణన2027 పై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జనగణన 2027 రెండు దశలలో జరుగుతుందని, ప్రస్తుత సంవత్సరం హౌజ్ లిస్టింగ్ కార్యక్రమం మే 10 నుంచి ప్రారంభం అవుతుందని, ప్రతి ఇంటికి సంబంధించి 35 ప్రశ్నల వివరాలు నెల రోజుల వ్యవధిలో సేకరించాలని కలెక్టర్ తెలిపారు. ఫిబ్రవరి 2027 లో హౌస్ లిస్టింగ్ ప్రకారం జనాభా వివరాల సేకరణ చేయడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ప్రతి 300 ఇండ్లు/800 జనాభా ఒక బ్లాక్ గా (హెచ్.ఎల్.బీ) నిర్దేశించి జనాభా లెక్కల చేసేందుకు బృందాలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. ఫీల్డ్ సర్వే సమయంలో మనం వేసుకునే అంచనా కంటే ఎక్కువ ఇండ్లు ఉండే అవకాశం ఉన్నందున 15 శాతం అధికంగా ఎన్యుమరేటర్లు నియామకం చేపట్టాలని అన్నారు. పట్టణ ప్రాంతాలలో హెచ్.ఎల్.బీ లు మరింత పెరిగే అవకాశం ఉందని ప్రతి గ్రామం, మున్సిపల్ వార్డుల వారీగా ఏర్పాటు చేయనున్న హెచ్.ఎల్.బీ. పేపర్ మీద రిపోర్ట్ సిద్దం చేసుకొని ఆన్ లైన్ నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి హెచ్.ఎల్.బీ పరిధిలో ఉన్న ఇండ్లు, ఆలయాలు, ప్రార్ధనా మందిరాలు, ఆట స్థలాలు, ఆసుపత్రులు ఏం ఉన్నాయో సరిగ్గా ప్లాన్ సిద్ధం చేసుకోవాలని అన్నారు. హెచ్.ఎల్.బీ ప్రక్రియ ఎంత పకడ్బందీగా చేసుకోగలిగితే రాబోయే 1.5 సంవత్సరాల కాలం పాటు జనాభా లెక్కల కార్యక్రమం అంత ప్రశాంతంగా నిర్వహించుకునే అవకాశం ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. హెచ్.ఎల్.బీ విభజన రాబోయే 10 రోజులలో తహసిల్దారులు స్థానిక పంచాయతీ కార్యదర్శి మున్సిపల్ కమిషనర్లు సహకారంతో పూర్తి చేయాలని 200 నుంచి 300 ఇండ్లు ఉన్న చిన్న చిన్న గ్రామ పంచాయతీలు, వార్డుల హెచ్.ఎల్.బీ ఆన్ లైన్ ఎంట్రీ చేయాలని కలెక్టర్ సూచించారు. ఏప్రిల్ 15 లోపు తుది హెచ్.ఎల్.బీ నిర్ధారణ పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. హెచ్.ఎల్.బీ ఆన్ లైన్ ఎంట్రీ సమయంలో జాగ్రత్తగా ఉండాలని అన్నారు. జనగణన 2027 కార్యక్రమం చాలా ముఖ్యమైన అంశమని, దీనిని ఎట్టి పరిస్థితులలో నిర్లక్ష్యం చేయవద్దని అన్నారు. హౌస్ లిస్టింగ్ నిర్వహించేందుకు జిల్లా వ్యాప్తంగా 1400 ఎన్యుమరేటర్లు అవసరం ఉంటుందని అంచనా వేశామని, ప్రతి గ్రామం మున్సిపాలిటీ పరిధిలో ఎంతమంది ఎన్యుమరేటర్ అవసరం ఉన్నారో వివరాలు అందించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డిఓ లు బి. గంగయ్య, సురేష్ , ఎంపీడీవోలు, తహసిల్దారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకుకూరల విత్తనాల పంపిణీ చేసిన సర్పంచ్ సంఘం లక్ష్మి కుమారి

**జూలూరుపాడు** మండల పరిధిలోని పడమట నర్సాపురం గ్రామపంచాయతీలో ఎవరి పేరడులో వారు ఇంటి ఇంటికి సరిపడా ఆకుకూరలు, కూరగాయలు పండించుకోవాలని కేంద్ర ప్రభుత్వం వంద శాతం రాయితీతో అందిస్తున్న విత్తనాలను నర్సాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సంఘం లక్ష్మి కుమారి రైతులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఉద్యనవన శాఖ అధికారి మాట్లాడుతూ రైతులు ఎవరి పెరడులో వాళ్లే స్వయంగా కూరగాయలు, ఆకుకూరలను సాగు చేసుకోవాలని కోరారు. అలాగే ప్రభుత్వ పథకాలు ప్రతి ఒక్కరూ తెలుసుకొని ప్రభుత్వం నుండి వచ్చే రాయి తిని అర్హులైన ప్రతి రైతు పొందాలని, తెలియకపోతే గ్రామపంచాయతీ సిబ్బంది లను లేదా ఉద్యానవన శాఖ అధికారూలను అడిగి తెలుసుకోవాలని సూచించారు. గ్రామ సర్పంచ్ సంగం లక్ష్మి కుమారి మాట్లాడుతూ నాలుగు నెలల్లోనే వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు చేయబడుతూ ప్రభుత్వ నుంచి వచ్చే ప్రతి పథకాన్ని నిరుపేద ప్రజలకు అందేలా చూస్తున్నామని, గ్రామ పంచాయతీలలో సిసి రోడ్లు, వీధిలైట్లు, రోడ్ల పక్కన ఉన్న చెట్లను పారిశుద్ధ్య పనులు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి హారిక, రైతులు నాగేశ్వరరావు, లక్ష్మి, గోపి, అశోక్ రెడ్డి, బోద వీరు, సంఘం చిన్న రాజు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

**కలెక్టర్ అనురాగ్ జయంతి**



**యాదాద్రి భువనగిరి, ఏప్రిల్ 1 ( పద్మక్రాంతి) :**ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించేలా వైద్యులు సిబ్బంది కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం శారాజీపేట లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రి లోని వార్డులలో పరిసరాలను పరిశీలించి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతిరోజూ శానిటేషన్ పనులు క్రమం తప్పకుండా నిర్వహించాలని సిబ్బందిని ఆదేశించారు. ఆసుపత్రి లో ఎంత మంది పనిచేస్తున్నారని,సిబ్బంది సంఖ్య, వారి హాజరు వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి సిబ్బంది విధులకు హాజరు అయినట్లు నమోదు చేసుకుంటున్న విషయాన్ని అటెండెన్స్ లాగిన్ ద్వారా పరిశీలించారు. ప్రతి రోజు ఓపి రోగుల సంఖ్య, వివరాల నమోదును అడిగి తెలుసుకున్నారు. రోగుల రిజిస్టర్‌ను సరిగా నిర్వహించాలనీ, ప్రతి రోగి వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని సూచించారు. ఆసుపత్రి లో అవసరమైన ఔషధాలు సరిపడా ఉన్నాయా లేదా అని సంబంధిత అధికారులను అడిగి తెలుసు కున్నారు. అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలన్నారు.రోగులకు అందిస్తున్న మందుల వివరాలను సక్రమంగా రికార్డు చేస్తున్నారా అనే అంశాన్ని కూడా పరిశీలించారు. రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా వైద్య అధికారి మనోహర్, షారాజీపేట పీహెచ్సీ వైద్యాధికారి సుమలత, వైద్య సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మహిళలు మీ గుండె ఆరోగ్యం పట్ల బీకేర్ ఫుల్

**కరీంనగర్ :** డాక్టర్. యమున మాట్లాడుతూ భారతదేశంలో మహిళల మరణాలకు గుండె జబ్బులే ప్రధాన కారణం.మహిళల్లో విభిన్నంగా ఉండే హార్ట్ ఎటాక్ లక్షణాలు:మెనోపాజ్ తర్వాత తగ్గే ఈస్ట్రోజెన్ హార్మోన్ రక్షణఅధిక రక్తపోటు,ఊబకాయంతో పెరుగుతున్న ముప్పు,జీవనశైలి మార్పులతోనే గుండె ఆరోగ్యం పదిలం.గుండెపోటు అనగానే సాధారణంగా పురుషులకే వస్తుందనే అపోహ చాలామందిలో ఉంది.కానీ వాస్తవానికి ఇది మహిళల ప్రాణాలకు కూడా పెనుముప్పుగా మారుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యూహెచ్ఓ,గణాంకాల ప్రకారం.. 2021లో భారతదేశంలో కొవిడ్-19 తర్వాత మహిళల మరణాలకు'ఇస్కీమిక్ హార్ట్ డిసీజ్ ఐహెచ్ డీ' రెండో ప్రధాన కారణమని తేలింది.ఆ ఏడాది లక్ష మందిలో 159.9 మంది కొవిడ్ వల్ల మరణించగా,99.4 మంది ఈ గుండె జబ్బు కారణంగా ప్రాణాలు కోల్పోయారు..ఇస్కీమిక్ హార్ట్ డిసీజ్‌నే కరోనరీ హార్ట్ డిసీజ్ అని కూడా పిలుస్తారు.గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమనుల గోడలలో కొవ్వు పదార్థం ప్లాక్, పేరుకుపోవడం వల్ల ఈ సమస్య తలెత్తుతుంది కాలక్రమేణా రక్తనాళాలు సన్నబడి,రక్త ప్రసరణకు ఆటంకం ఏర్పడుతుంది..డాక్టర్. యమున తెలిపారు.

## ముందస్తు ఖరీఫ్ నందు రైతులు ఉల్లి సాగును తగ్గించాలి

**తుగ్గలి:** ముందస్తు ఖరీఫ్ (ఎండాకాలం) నందు రైతులు ఉల్లి సాగును సాధ్యమైనంత వరకు తగ్గించాలని కర్నూలు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులను జారీ చేసినట్లు తుగ్గలి మండల వ్యవసాయ అధికారి సురేష్ యాదవ్ తెలియజేశారు.బుధవారం రోజు ఆయన మాట్లాడుతూ స్థానిక పరిస్థితుల ఆధారంగా అనుకూలమైన ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ తెలియజేశారని,సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు అందరూ రైతులకు సరైన అవగాహన కల్పించి ఇతర పంటలను సాగు చేసే విధంగా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారన్నారు.మార్కెట్ పరిస్థితులను ఆధారంగా రైతులకు లాభం కలిగేలా పంట ఉత్పత్తులను ప్రోత్సహించాలని కలెక్టర్ తెలియజేశారని ఏవో తెలియజేశారు.కావున సంబంధిత అధికారులు అందరూ కఠినంగా ఈ నియమాలను పాటించి క్షేత్రస్థాయిలో పర్యవేక్షణను చేసి ఎండాకాలంలో ఉల్లి సాగును తగ్గించే విధంగా చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలియజేశారు.

## హనుమాన్ జయంతి శోభయాత్రలో డీజేలకు అనుమతి లేదు

**మహబూబ్ నగర్ :** "హనుమాన్ జయంతి" పండుగను దృష్టిలో ఉంచుకొని శాంతి భద్రతలు పరిరక్షణ కోసం శోభయాత్రలలో డీజేలను అనుమతించవద్దని జిల్లా పోలీసు శాఖ కఠిన నిర్ణయం తీసుకున్నది. జిల్లా ఎస్పీ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఇన్స్పెక్టర్ అప్పయ్య పట్టణ పరిధిలోని డీజే నిర్వాహకులను పోలీస్ స్టేషన్కు పిలిపించి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి స్పష్టమైన మరియు కఠినమైన సూచనలు జారీ చేశారు. శోభయాత్రలలో డీజేలను వినియోగించరాదని, ఎవరైనా ఈ ఆదేశాలను ఉల్లంఘించిన పక్షంలో సంబంధిత వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా, పట్టణంలోని డీజే యజమానులందరినీ మహబూబ్నగర్ అర్బన్ తహశీల్దార్ సమక్షంలో బైండోవర్ చేయడం జరిగినది. పండుగ సందర్భంగా శాంతియుత వాతావరణం నెలకొల్పేందుకు ప్రజలు, నిర్వాహకులు పోలీసు శాఖకు సహకరించాలని ఇన్స్పెక్టర్ కోరారు.

## గద్దర్ ఫౌండేషన్ సభను జయప్రదం చేయండి

**ప్రజా సంఘాల పిలుపు**

**మెదక్ :** గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 6న హైదరాబాద్ లో జరిగే ప్రశ్నించే గొంతులు సాధించిన విజయాలపై రాష్ట్ర స్థాయి సభను జయప్రదం చేయాలని ప్రజా సంఘాల నాయకులు జెల్లా సుధాకర్, పి శంకర్, హైమద్ లు పిలుపునిచ్చారు. గద్దర్ ఫౌండేషన్ పోస్టర్ ను బుధవారం నాడు మెదక్ గుల్షన్ క్లబ్ లో విడుదల చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజా యుద్ధ నౌక గద్దర్ పై కాల్పులు జరిగిన రోజున గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం సభను నిర్వహిస్తారని తెలిపారు. ఈ దినాన్ని గద్దర్ పునర్జన్మ దినంగా సైతం పాటిస్తారని తెలిపారు. ఏప్రిల్ 6న హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సాయంత్రం ఐదు గంటల నుండి జరిగే ప్రశ్నించే గొంతులు సాధించిన విజయాల సభకు ప్రతి ఒక్కరు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా అధ్యక్షులు దుబాసి సంజీవ్, సీనియర్ జర్నలిస్ట్ నాగరాజు,నీరుడి ఇసాక్, కంబాల పోచయ్య, బత్తుల ప్రసాద్, కళాకారులు మధు కృష్ణ, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ఆధ్వర్యంలో హెల్త్ క్యాంపు నిర్వహణ

**రాజపేట :** రాజపేట మండలంలోని సింగారం గ్రామంలో ప్రజాపాలన ప్రగతి నివేదిక కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజున ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రాజాపేట లోని ఆయుస్మాన్ ఆరోగ్య మందిర్ ఆధ్వర్యంలో సింగారం గ్రామం లో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. దీనికి సర్పంచ్ కొండ ప్రమీల పాండరి ఉపసర్పంచ్ కరుణాకర్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి ఈ హెల్త్ క్యాంప్ లను అందరూ వినియోగించుకోవాలని గ్రామ ప్రజలను కోరారు. ఇటువంటి కార్యక్రమం వలన అందరికీ వైద్యం అందుతుందని వారు పేర్కొన్నారు. ఇందులో బిపి షుగర్ క్యాన్సర్ టీబీ వారికి రక్త పరీక్షలు చేసి మందులు

# బిజినెస్

## ఖాతాదారులకు బిగ్ అలర్ట్..




తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని బ్యాంకు ఖాతాదారులకు అలర్ట్. ఇవాళ బ్రాంచ్ సేవలు దూరం కాబోతున్నాయి. బ్యాంకులు ఓపెన్ గా ఉన్నప్పటికీ, ఖాతాదారులకు సంబంధించిన సేవలు మాత్రం నిలిపివేయనున్నారు. ఆర్థిక సంవత్సరం ముగింపునకు సంబంధించిన పనులను బ్యాంక్ సిబ్బంది పూర్తి చేయాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే కస్టమర్లకు ఈ రోజు బ్యాంకులు అందుబాటులో ఉండబోవు. కానీ మొబైల్, ఇంటర్నెట్ బ్యాంకింగ్, ఏటీఎం లాంటి సేవలు మాత్రం యథావిధిగా కొనసాగుతాయి. కానీ బ్యాంక్ బ్రాంచీలలో నగదు జమ, విత్ డ్రాయల్ లాంటి సేవలు ఉండబోవు. ఇక ఏప్రిల్ 2వ తేదీన గురువారం బ్యాంకులు యథావిధిగా పనిచేస్తాయి. అటు ఏప్రిల్ మూడవ తేదీన గుడ్ ఫ్రైడే. ఆ రోజున మాత్రం మళ్లీ బ్యాంకులకు సెలవు ఉంటుంది. ఈ విషయాలను గుర్తించి లావాదేవీలు చేసుకోవాలని బ్యాంకు అధికారులు చెబుతున్నారు.

## ఏప్రిల్ 1వ తేదీ నుంచి జరిగే మార్పులు ఇవే !



భారతదేశ ప్రజలకు బిగ్ అలర్ట్. ఏప్రిల్ 1వ తేదీ నుంచి కొత్త రూల్స్ అమలులోకి రాబోతున్నాయి. ప్రతి నెల ఒకటో తారీఖు వచ్చిందంటే చాలు ధరలు హెచ్చుతగ్గులు కావడం, లేదా బ్యాంకులకు సంబంధించిన ఏదైనా అప్డేట్ రావడం లాంటివి జరుగుతూ ఉంటాయి. అయితే ఇవాల్టి నుంచి కూడా కొన్ని కీలక మార్పులు జరగబోతున్నాయి. ముఖ్యంగా డిజిటల్ చెల్లింపులు చేసేటప్పుడు కేవలం ఓటీపీ ద్వారా మనం చేసేవాళ్లం. కానీ ఇకపై ప్రతి ట్రాన్సాక్షన్ కు పిన్/పాస్ వర్డ్, రిజిస్టర్డ్ డివైజ్, ఫింగర్ ప్రింట్ లేదా ఫేస్ ఐడీ లాంటివి కనీసం రెండు ఉండాలి. సైబర్ స్కాంలను నియంత్రించేందుకు గాను ఈ చర్యలు తీసుకుంటున్నారు. అలాగే ఇండియాలోని అన్ని పెట్రోల్ బంక్ ల్లో ఇ-20 పెట్రోల్ తప్పనిసరి చేసింది కేంద్రం. కేవైసీ చేయని ఫాస్ట్ ట్యాగ్ అకౌంట్లు బ్లాక్ అవుతాయి. ఇక కొన్ని బ్యాంకులు డెబిట్ కార్డు నిర్వహణ చార్జీలను అమాంతం పెంచేశాయి. అలాగే ఇకపైన కొత్త బీమా పాలసీలను తప్పనిసరిగా ఎలక్ట్రానిక్ రూపంలోనే జారీ చేయాల్సి ఉంటుంది. అలాగే గోల్డ్ లోన్ రీ-పేమెంట్ గడువు 180 రోజుల నుంచి 270 రోజులకు పెంచినట్లు తెలుస్తోంది.

## ఇ-కామర్స్ ఎగుమతులపై సీబీఐసీ సంస్కరణలు

ఇ-కామర్స్ ఎగుమతులు, కొరియర్ ఆధారిత దిగుమతులు - ఎగుమతులను బలోపేతం చేయడానికి, క్రమబద్ధీకరించడానికి ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చేలా సమగ్ర సంస్కరణలను కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్ బోర్డు (సీబీఐసీ) ప్రారంభించింది. వ్యాపార సౌలభ్యాన్ని పెంచే లక్ష్యంతో, కొరియర్ ఎగుమతులపై ఒక్కో సరకు రవాణాకు ఉన్న రూ.10 లక్షల విలువ పరిమితిని పూర్తిగా తొలగించడం, తిరిగి వచ్చిన, తిరస్కరణకు గురైన పార్సిళ్లను నిర్వహించడానికి ఒక క్రమబద్ధమైన విధానాన్ని ప్రవేశపెట్టడం, క్లియర్ కాని సరకుల కోసం చట్టబద్ధంగా ఆమోదించిన 'రిటర్న్ టు ఆరిజన్' (ఆర్‌టీఓ) యంత్రాంగాన్ని ప్రవేశపెట్టడం వంటి సంస్కరణలు ఇందులో ఉన్నాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ మంగళవారం తెలిపింది. ఇది లాజిస్టిక్స్ లోపాలను తగ్గిస్తుందని, ముఖ్యంగా ఎంఎస్‌ఎంఈలు, చేతివృత్తుల వారు, అంకురాల నిర్వాహకుల ప్రపంచ ఎగుమతి పోటీతత్వాన్ని బలోపేతం చేస్తుందని ఆర్థిక శాఖ పేర్కొంది.

# లక్ష మార్క్ ఆశలు ఆవిరి

స్టాక్ మార్కెట్లలో లాభాల పంట పండుతుందని ఆశించిన ఇన్వెస్టర్లకు గతేడాది కోలుకోని దెబ్బ తీసింది. గడిచిన ఏడాది కాలంగా అంతర్జాతీయ యుద్ధ మేఘాలు, ముడి చమురు సెగలు, రూపాయి పతనం, దేశీయ వృద్ధి రేటుపై అనుమానాలు, భయాలు వంటి ముప్పేట దాడులతో దలాల్ స్ట్రీట్ అతలాకుతలమైంది. కష్టపడి దాచుకున్న లక్షల కోట్ల రూపాయల సంపద కళ్లముందే హరించుకుపోవడంతో సామాన్య ఇన్వెస్టర్ల నుండి బడా ట్రేడర్ల వరకు అంతా గొల్లుమంటున్నారు. ఆర్థిక సంవత్సరం 2025-26లో అమ్మకాల ఒత్తిడితో సెన్సెక్స్ 7 శాతం, నిఫ్టీ 5 శాతం మేర కుంగిపోవడంతో ఈ ఆర్థిక సంవత్సరం ఇన్వెస్టర్లకు భారీ నష్టాలను మిగిల్చింది. విదేశీ ఇన్వెస్టర్లు సుమారు రూ.1.80 లక్షల కోట్ల నిధులను వెనక్కి తీసుకోవడం మార్కెట్లను మరింత అగాధంలోకి నెట్టింది. మరోవైపు చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా రూపాయి 95 మార్కును దాటడం ఇన్వెస్టర్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తించింది. వెరసి గతేడాది మార్కెట్ సంబరం కాస్తా విషాదంగా మారి మదుపర్ల జేబులకు భారీ చిల్లులు పెట్టింది. గతేడాది సెప్టెంబర్ నుంచి భారత ఈక్విటీ మార్కెట్లు పెట్టుబడిదారులను తీవ్ర నిరాశకు గురిచేశాయి. ఒకానొక దశలో సెన్సెక్స్ 1,00,000 మార్కును చేరుకుంటుందని విశ్లేషకులు అంచనా వేయగా.. దానికి విరుద్ధంగా ప్రస్తుతం సూచీలు రెండేళ్ల కనిష్ట స్థాయికి పడిపోయాయి. దీంతో 2025-26 మార్కెట్లకు గడ్డుకాలంగా మారింది. 2025 మార్చి ముగింపు నాటికి సెన్సెక్స్ 77,414 వద్ద ముగిసింది. ఈ ఏడాది సెన్సెక్స్ 5,467 పాయింట్లు లేదా



7 శాతం పతనమై మార్చి 30 నాటికి 72,000 దిగువన 71,947కు పరిమితమయ్యింది. గత రెండేళ్లలో సెన్సెక్స్ రెండుసార్లు 85,000 మార్కును తాకినప్పటికీ ఆ స్థాయిని నిలబెట్టుకోలేకపోయింది. మార్కెట్ అస్థిరతను సూచించే 'ఇండియా విఐఎక్స్ ఇండెక్స్ గత ఏడాది కాలంలో 120 శాతం పెరిగి 27.89 వద్ద ముగియడం మార్కెట్లలో నెలకొన్న భయాందోళనలకు అద్దం పడుతోంది. 2025-26లో బిఎస్ఇలో లిస్టింగ్ కంపెనీల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.413.75 లక్షల కోట్ల నుండి రూ.412.41 లక్షల కోట్లకు పడిపోయింది. అంటే ఇన్వెస్టర్లు సుమారు రూ.1,34,414 కోట్ల మేర తమ సంపదను కోల్పోయారు.

# 12,000మంది భారతీయ ఉద్యోగులపై ఒరాకిల్ వేటు

అమెరికాకు చెందిన ఐటి సంస్థ ఒరాకిల్ సుమారు 12,000మంది భారతీయ ఉద్యోగులపై వేటు వేసింది. నెలరోజుల్లో మరో విడత తొలగింపులు వుండవచ్చని ప్రభావిత ఉద్యోగులు మంగళవారం తెలిపారు. సమాచారమిచ్చిన ఉద్యోగుల్లో ఒకరు ఆ సంస్థ మానవ వనరుల విభాగానికి చెందిన వారు. తొలగించిన ఉద్యోగులతో కలిపి ఒరాకిల్ ఇండియాలో సుమారు 30,000మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా ఈ సంస్థ 30,000మంది ఉద్యోగులను తొలగించింది. సంస్థ పునర్వ్యవస్థీకరణ, కార్యకలాపాల క్రమబద్ధీకరణలో భాగంగా వారి విధులు సంస్థకు అవసరం లేదని ఉద్యోగులకు పంపిన ఈమెయిల్‌లో తెలిపింది. అదనంగా మూడు నెలల జీతం, సంస్థలో పనిచేసిన ప్రతి ఏడాదికి 15 రోజుల జీతం, మిగిలిన సెలవులను నగదుగా మార్చుకునే అవకాశం, వేతనం ఆధారంగా గ్రాట్యుటీ చెల్లించనున్నట్లు తెలిపింది. అయితే గడువుతేదీలోగా స్వచ్ఛందంగా, స్నేహపూర్వకముగా రాజీనామా చేసిన ఉద్యోగులు మాత్రమే ఈ పరిహారం పొందుతారని పేర్కొంది. ఉద్యోగుల తొలగింపులపై వ్యాఖ్యానించేందుకు ఒరాకిల్ నిరాకరించింది. భారత్‌లో




ఒరాకిల్ అమలు చేస్తున్న 16 గంటల పనివిధానానికి వ్యతిరేకంగా నిరసన తెలిపినందుకు గాను, సెప్టెంబర్‌లో తనను ఉద్యోగం నుండి తొలగించారని ఆ సంస్థ మాజీ ఉద్యోగి ఒకరు తెలిపారు. స్థానిక చట్టాలు చాలా కఠినంగా ఉన్నందున, అమెరికాలో చాలా మంది భారతీయ ఉద్యోగులు ప్రభావితమయ్యారని సంబంధిత వర్గాలు తెలిపాయని అన్నారు.

# స్పోర్ట్స్

# ఢిల్లీ బోణీ.. లక్నోపై ఘన విజయం

### సమీర్ అజేయ అర్ధ సెంచరీతో విజృంభణ

### రాణించిన ఎంగ్డి,నటరాజన్

**లక్నో :** ఐపీఎల్‌లో ఢిల్లీ బోణీ కొట్టింది. బుధవారం లక్నోతో జరిగిన పోరులో ఢిల్లీ 6 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. లక్నో నిర్దేశించిన 142 పరుగుల లక్ష్యాన్ని ఢిల్లీ 17.1 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 145 పరుగులు చేసింది. సమీర్ రిజ్వి(47 బంతుల్లో 70 నాటౌట్, 5ఫోర్లు, 4సిక్సులు) అజేయ అర్ధసెంచరీతో అదరగొట్టగా, స్టబ్స్(32 బంతుల్లో 39 నాటౌట్) సాధికారిక ఇన్నింగ్స్‌తో ఆకట్టుకున్నాడు. ప్రిన్స్ యాదవ్(2/20) రెండు వికెట్లు తీశాడు. టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో.. క్యాపిటల్స్ బౌలర్ల ధాటికి 18.4 ఓవర్లలో 141 రన్స్‌కే కుప్పకూలింది. అబ్దుల్ సమద్ (25 బంతుల్లో 36, 3 ఫోర్లు, 1 సిక్స్), మిచెల్ మార్ష్ (28 బంతుల్లో 35, 2 ఫోర్లు, 3 సిక్సులు) మినహా మిగిలినవారంతా విఫలమయ్యారు. ఢిల్లీ బౌలర్లలో ఎంగిడి (3/27), నటరాజన్ (3/29) తలా మూడు వికెట్లు పడగొట్టగా స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్ (2/31) రెండు వికెట్లు తీశాడు.

**జెయింట్స్ తడబాటు**

బౌలర్లకు సహకరించే లక్నో పిచ్‌పై టాస్ గెలవగానే అక్షర్ మరో ఆలోచన లేకుండా బౌలింగ్ ఎంచుకోగా అతడి నిర్ణయాన్ని సరైనదే అని నిరూపిస్తూ క్యాపిటల్స్ బౌలర్లు ఆరంభం నుంచే కట్టుదిట్టంగా బంతులేశారు. గత సీజన్‌లో మార్ష్‌కు అండగా రాణించిన ఓపెనర్ మార్క్రమ్ కాదని బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుకొచ్చిన కెప్టెన్ రిషభ్ పంత్ (7).. రెండో ఓవర్లోనే దురదృష్టవశాత్తూ రనౌట్ అయ్యాడు. అక్షర్ వేసిన పవర్ ప్లే ఆఖరి ఓవర్లో లాంగాన్ మీదుగా సిక్స్ కొట్టిన మార్క్మ్ (11) తర్వాతి బంతికే క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. తర్వాత నటరాజన్.. బదోనిని ఔట్ చేయగా ఎంగిడి, ప్రమాదకర పూరన్ (8)ను బౌల్డ్ చేశాడు. టాపార్డర్ విఫలమవుతున్నా అడపాదడపా షాట్లు ఆడిన మార్ష్.. కుల్‌దీప్ ఓవర్లో లాంగాఫ్ మీదుగా భారీ షాట్ ఆడబోయి స్టబ్స్ చేతికి చిక్కడంతో లక్నో కష్టాలు మరింత రెట్టింపయ్యాయి. 10 ఓవర్లకు ఆ జట్టు చేసింది 80/5 పరుగులే. ఈ క్రమంలో సమద్ కాస్త





ప్రతిఘటించి వికెట్ల పతనానికి అడ్డుకట్ట వేశాడు. ముకుల్ (14), షాబాజ్ (15లి)తో కలిసి ఆ జట్టుకు విలువైన పరుగులు జతచేశాడు. కానీ నటరాజన్ తన ఆఖరి ఓవర్లో సమద్‌ను ఔట్ చేయడంతో లక్నో ఇన్నింగ్స్ ముగియడానికి పెద్దగా టైమ్ పట్టలేదు. 4 పరుగుల వ్యవధిలో ఆ జట్టు చివరి నాలుగు వికెట్లను కోల్పోయి ఆలౌట్ అయింది.

**రిజ్వి, స్టబ్స్ విజృంభణ**

26/4. స్వల్ప ఛేదనలో 4 ఓవర్లకు ఢిల్లీ స్కోరిది. లక్ష్యం చిన్నదే అయినా ఆ జట్టు ఛేదన కష్టంగానే సాగింది. పటిష్టమైన బౌలింగ్ లైనప్‌నకు తోడు పిచ్ సహకరిస్తుండటంతో లక్నో బౌలర్లు పవర్ ప్లేలో క్యాపిటల్స్ బ్యాటర్లకు చుక్కలు చూపించి టాపార్డర్‌ను పెవిలియన్‌కు పంపారు. తొలి బంతికి రాహుల్‌ను షమీ డకౌట్ చేయగా రెండు బౌండరీలు ఓ సిక్స్ కొట్టిన నితీశ్ రాణా (15)ను మోహ్సిన్ ఖాన్ పెవిలియన్‌కు పంపాడు. తర్వాతి ఓవర్లో ప్రిన్స్ యాదవ్.. ఈ లీగ్‌లో అరంగేట్రం చేసిన లంక ఓపెనర్ పతుమ్ నిస్సంక (1)తో పాటు అక్షర్ పటేల్‌నూ ఔట్ చేయడంతో ఢిల్లీ ఆత్మరక్షణలో పడింది. ఈ క్రమంలో రిజ్వి, స్టబ్స్ వికెట్లను కాపాడుకునేందుకు ప్రాధాన్యమిచ్చారు. క్రీజులో కుదురుకున్నాక షాబాజ్ పదో ఓవర్లో రిజ్వి.. 3 ఫోర్లతో 16 రన్స్ రాబట్టాడు. మార్క్మ్ 14వ ఓవర్లో 6, 4తో 37 బంతుల్లో అతడి అర్ధ శతకం పూర్తయింది. ఆఖరి 6 ఓవర్లలో క్యాపిటల్స్ విజయానికి 36 పరుగులు అవసరం కాగా...రిజ్వి ఆకాశమే హద్దుగా చెలరేగాడు. మోహిసిన్ వేసిన 16వ ఓవర్‌లో ఓ ఫోర్, సిక్స్‌తో రిజ్వి 13పరుగులు పిండుకోవడంతో గెలుపు సమీకరణం కాస్తా 24 బంతుల్లో 16కు చేరింది. అప్పటి వరకు పొదుపు బౌలింగ్ చేసిన మోహిసిన్ అదే ఒరవడి కొనసాగించలేకపోయాడు. ఆఖర్లో సమద్ బౌలింగ్‌లో సిక్స్‌తో రిజ్వి..ఢిల్లీకి విజయాన్ని కట్టబెట్టాడు.

**సంక్షిప్త స్కోర్లు**

లక్నో: 18.4 ఓవర్లకు 141 ఆలౌట్ (సమద్ 36, మార్ష్ 35, ఎంగిడి 3/27, నటరాజన్ 3/29)

ఢిల్లీ: 17.1 ఓవర్లలో 145/4(రిజ్వి 70 నాటౌట్, స్టబ్స్ 39 నాటౌట్, ప్రిన్స్ 2/20, షమీ 1/28)

## క్వార్టర్స్‌కు విశ్వనాథ్, సచిన్



**ఉలన్‌బాతర్ (మంగోలియా) :** ఏషియా బాక్సింగ్ చాంపియన్‌షిప్‌లో మూడో రోజూ భారత బాక్సర్లు దుమ్మురేపారు. మంగోలియాలో జరుగుతున్న ఈ టోర్నీలో భాగంగా విశ్వనాథ్ సురేశ్, సచిన్ సివాచ్ క్వార్టర్స్‌కు దూసుకెళ్లారు. పురుషుల 50 కిలోల క్యాటగిరీలో విశ్వనాథ్.. 5-0తో కిర్గిస్థాన్ బాక్సర్ బెక్జట్ ఎర్గెషోవ్‌పై ఏకపక్ష విజయం సాధించి తదుపరి రౌండ్‌కు ముందంజ వేశాడు. మెన్స్ 60 కిలోల విభాగంలో సచిన్.. 4-1తో బుయండలై బయర్ఖు (మంగోలియా)ను ఓడించి క్వార్టర్స్ చేరాడు.

## జింబాబ్వే పర్యటనకు భారత్



**ముంబై :** వరల్డ్ చాంపియన్ భారత జట్టు ఈ ఏడాది జులైలో జింబాబ్వే పర్యటనకు వెళ్లనుంది. ఆఫ్రికా దేశంతో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఆడేందుకు గాను టీమ్‌ఇండియా.. జింబా బ్వే పర్యటనకు వెళ్లనున్నట్టు బుధవారం బీసీసీఐ ఒక ప్రకటనలో తెలిపింది. ఇటీవలే పొట్టి ప్రపంచకప్‌ను వరుసగా రెండోసారి దక్కించుకున్న భారత్.. చివరిసారిగా 2024లో జిం బాబ్వే టూర్‌కు వెళ్లింది. ప్రపంచకప్ విజయం తర్వాత టీమ్‌ఇండియాకు ఇదే తొలి ద్వైపాక్షిక సిరీస్. హరారే స్పోర్ట్స్ క్లబ్ వేదికగా జులై 23, 25, 26 తేదీల్లో ఇరుజట్ల మధ్య మూడు మ్యాచ్‌లు జరుగుతాయి.

# అందుకే తెలుగు సినిమాల్లో నటించడం లేదు మలయాళ స్టార్‌టొవినో థామస్



మలయాళ స్టార్ హీరో టొవినో థామస్ నటిస్తున్న భారీ బడ్జెట్ మూవీ "పళ్లిచట్టంబి". ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్ ఫిలింస్, సి క్యూబ్ బ్రోస్ ఎంటర్ టైన్ మెంట్స్ బ్యానర్స్ పై నౌఫల్, బ్రిజీష్, చాణక్య చైతన్య చరణ్ నిర్మిస్తున్నారు. డిజో జోస్ ఆంటోనీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో కయదు లోహర్ హీరోయిన్ గా నటిస్తోంది. ఏప్రిల్ 10న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ నేపథ్యంలో తాజాగా హీరో టొవినో థామస్, హీరోయిన్ కయదు లోహర్ మీడియాతో ముచ్చటించారు. హీరో టొవినో థామస్ మాట్లాడుతూ.. డిజో పళ్లిచట్టంబి కథ చెప్పినప్పుడు చాలా ఎగ్జైటింగ్ గా అనిపించింది. ఈ సినిమా చేయాలని ఫిక్స్ అయ్యాం. ఆ తర్వాత నేను కమిట్ మూవీస్ ఫినిష్ చేశాను. డిజో కూడా జనగణమన సినిమాతో పాటు మరో మూవీ రూపొందించాడు. ఆ తర్వాత ఈ సినిమా వర్క్ ప్రారంభించాం. కొద్ది రోజుల తర్వాత ప్రొడ్యూసర్ మారారు. మేము వేరే ప్రొడ్యూసర్స్ ను ప్రాజెక్ట్ లోకి తీసుకున్నాం. ఈ కథ ప్రకారం హీరో బలంగా కనిపించాలి. విలన్స్ ను విసిరిపారేసేలా ఉండాలి. అందుకే వెయిట్ పెరిగాను. అప్పటిదాకా డైటింగ్ చేసే నేను ఈ చిత్రం కోసం డైటింగ్ పక్కనపెట్టాను. హెయిర్ స్టైల్, మీస కట్టుతో ఒక మంచి లుక్ లోకి మారాను. డిజోతో వర్క్ చేయడంలో ఎలాంటి ప్రెజర్ ఉండదు. సెట్ లో కూల్ గా వర్క్ చేసుకుంటూ వెళ్తాడు. ఆయనకు కోపం వస్తుందా అనేది కూడా తెలియదు. పళ్లిచట్టంబి సినిమా 50వ దశకంలో కేరళలో జరిగిన ఇన్సిడెంట్స్ స్ఫూర్తిగా ఫిక్షనల్ గా సాగే మూవీ. అప్పుడు సామాజికంగా ఎలాంటి పరిస్థితులు ఉన్నాయో వాటినే మూవీలో చూపించాం. అంతేకానీ ఆ పరిస్థితుల నేపథ్యాన్ని మా అభిప్రాయ కోణంలో చూపించలేదు. మీరు ఒక్కసారి సినిమా చూస్తే మూవీ సోల్ అర్థమవుతుంది. మా మూవీలో మానవత్వం ముఖ్యమనే పాయింట్ ను చూపిస్తున్నాం. నా వ్యక్తిగత అభిప్రాయంలో కూడా మనమంతా ఒక్కటే. ఎవరు తక్కువ, ఎవరు ఎక్కువ కాదు. పళ్లిచట్టంబి ఒక బ్యూటిఫుల్ ఎమోషనల్ ఫిలిం, ఫ్యామిలీ అంతా కలిసి చూసేలా ఉంటుంది.

# పాతికేళ్ల యువకుడిగా...

## వందో సినిమాలో ఫ్యాన్స్‌కి ట్రీట్



సెంచరీ టచ్ చేయడమంటే ఆ మజా వేరు. ప్రస్తుతం నాగార్జున ఆ జోష్‌లోనే ఉన్నారు. నటుడిగా నూరవ సినిమా మైల్ స్టోన్‌ని టచ్ చేశారు నాగ్. కెరీర్‌లో అత్యంత కీలకమైన మలుపు కాబట్టి తన నూరవ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ పై అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్నారు. నాగార్జున హీరోగా ఈ చిత్రాన్ని తమిళ దర్శకుడు ఆర్ఏ కార్తీక్ తెరకెక్కిస్తున్నారు. ఇప్పటికే 45 శాతం చిత్రీకరణ పూర్తయింది. ఈ నేపథ్యంలో ఒక ఆంగ్ల పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో నాగార్జున ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. ఈ చిత్రంలో తాను 25 ఏళ్ల నుంచి 60 ఏళ్ల వరకు వివిధ దశల్లో, విభిన్న గెటప్స్‌లో కనిపించనున్నట్లు నాగార్జున ఆ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు. పాతికేళ్ల యువకుడిగా కనిపించడానికి 'డీ--ఏజింగ్' టెక్నాలజీని ఉపయోగిస్తున్నారట. అభిమాన హీరో ఇలా తక్కువ వయసులో కనిపించడం అనేది ఫ్యాన్స్‌కి మంచి ట్రీట్‌లాంటిదని చె??పచ్చు. ఇక సాదా సీదా స్థాయి నుంచి కోటీశ్వరుడిగా ఎదిగే ఒక వ్యక్తి ప్రయాణం నేపథ్యంలో సాగే ఈ చిత్రకథ తండ్రీ--కూతుళ్ల మధ్య ఉండే సెంటిమెంట్ చుట్టూ తిరుగుతుందని కూడా నాగార్జున పేర్కొన్నారు. ఈ చిత్రంలో టబు, సుస్మితా భట్, విజయేంద్ర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి 'కింగ్ 100, కింగ్ 100 నాటౌట్, లాటరీ కింగ్' వంటి టైటిల్స్‌ని పరిశీలిస్తున్నారట. ఈ చిత్రాన్ని దసరాకి రిలీజ్ చేయాలనుకుంటున్నారని సమాచారం.



# ఆ అవకాశం ఇప్పటివరకూ రాలేదు మాళవికా నాయర్

"చిత్ర పరిశ్రమలో ఇన్నేళ్ల నా సినీ ప్రయాణం పట్ల ఒక నటిగా హ్యాపీగా ఉన్నాను. అయితే సంతృప్తిగా లేను. నేను పూర్తి స్థాయిలో సంతృప్తి చెందే పాత్ర చేసే అవకాశం ఇప్పటివరకు రాలేదు. ఇంకా మంచి పాత్రలు చేయాలని కోరుకుంటున్నాను. అయితే 'బైకర్' సినిమాలో నటనకి ప్రాధాన్యం ఉన్న పాత్ర చేశాను. ఈ చిత్రం కుటుంబ ప్రేక్షకులకు ఎమోషనల్‌గా కనెక్ట్ అవుతుంది" అని హీరోయిన్ మాళవికా నాయర్ చెప్పారు. శర్వానంద్, మాళవికా నాయర్ జోడీగా నటించిన చిత్రం 'బైకర్'. అభిలాష్ రెడ్డి కంకర దర్శకత్వం వహించారు. విక్రమ్ సమర్పణలో యూవీ క్రియేషన్స్‌పై వంశీ--ప్రమోద్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 3న విడుదల కానుంది. ఈ సందర్భంగా మాళవికా నాయర్ విలేకరులతో మాట్లాడుతూ-- "బైకర్' కథ మూడు టైమ్‌లైన్స్‌లో సాగుతుంది. నా పాత్ర కూడా ఇన్‌వాల్వ్ అవుతూ ఉంటుంది. రేసింగ్ బ్యాక్‌డ్రాప్ సినిమా అయినప్పటికీ మంచి ఫ్యామిలీ ఎమోషన్స్ కూడా ఉన్నాయి. తండ్రీ కొడుకుల భావోద్వేగాలు ఆకట్టుకుంటాయి. ఈ సినిమా స్ఫూర్తినిస్తుంది. ఇక ప్రతిసారీ కొత్త క్యారెక్టర్ చేయాలని ఉండటం వల్లే గ్యాప్ వస్తోంది. ఓ పాత్ర చేసే ముందు ప్రేక్షకులను దృష్టిలో పెట్టుకుంటాను... కొత్తగా అనిపిస్తేనే చేస్తాను" అని తెలిపారు.

# వంద దేవుళ్లు సాంగ్.. విజయ్ ఆంటోనీ, స్వాసిక 'ఇది కలనో' సాంగ్

తెలుగు, తమిళ ప్రేక్షకులకు పెద్దగా ఇంట్రడక్షన్ అవసరం లేని యాక్టర్ విజయ్ ఆంటోని. ఈ మల్టీ టాలెంటెడ్ యాక్టర్ శశి డైరెక్షన్‌లో నటించిన చిత్రం బిచ్చగాడు. ఈ మూవీ బాక్సాఫీస్ ఏ రేంజ్‌లో షేక్ చేసిందో తెలిసిందే. తాజాగా ఈ ఇద్దరి కాంబోలో వస్తోన్న మూవీ 'వంద దేవుళ్లు'. ఈ చిత్రం నుంచి ఇది కలనో సాంగ్ విడుదల చేశారు. భాష్య శ్రీ రాసిన ఈ పాటను శిభి శ్రీనివాసన్, శిరీష భాగవతుల వాయిస్ అందరినీ ఇంప్రెస్ చేసేలా సాగుతుంది. ఇప్పటికే విడుదల చేసిన ఈ సినిమా ఫస్ట్‌లుక్ పోస్టర్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచుతోంది. రైతు సమస్యల చుట్టూ తిరిగే బలమైన సామాజిక సందేశంతో వస్తోన్న ఈ మూవీలో స్వాసిక, అజయ్, కావ్య, శక్తి, పదిని, కర్నాస్, బాలాజీ శక్తివేల్, దివాకర్, అరుళ్ దాస్, బక్స్, వినోదిని, మునిష్ కాంత్, కొడంగి వడివేలు ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రానికి భాష్య శ్రీ డైలాగ్ రైటర్‌గా కూడా పనిచేస్తున్నాడు. విజయ్ ఆంటోని ఫిల్మ్ కార్పోరేషన్, ఫాతిమా విజయ్ ఆంటోనీ సమర్పణలో సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్ మీద రామంజనేయులు జవ్వాజి ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ఈ మూవీని వేసవిగా కానుకగా ప్రేక్షకుల ముందుకు తీసుకొస్తున్నారు.



Printed, Published and Owned by Ganji. Venkatesh, Printed At Nandini Printers H.NO . 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 And Published From H.NO. 3-29, Mankhal Village, Tukkuguda Muncipalty, Maheswaram Mandal, Ranga Reddy District - Pin Code 501359 Telangana State.
Editor Ganji Venkatesh RNI NO: TELTEL /2022/85167, Phone NO 9705347284, Email ID:Padmakranthi2022@gmail.com.